# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 9, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నరోత్తమ్.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఏర్పుల నరోత్తమ్‌ను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీచేసింది. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బండా శ్రీనివాస్ పదవీ కాలం ఆగస్టు 23న ముగిసింది. ఆయన స్థానంలో నరోత్తమ్ నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పస్తాపూర్‌కు చెందిన నరోత్తమ్ ఉస్మానియాలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఇరిగేషన్ శాఖలో ఏఈగా, డీఈగా సేవలు అందించారు. ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన నరోత్తమ్.. 2009లో జహీరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. స్నేహ ఫౌండేషన్ స్థాపించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేశారు.



# 15 మంది నేతల చూపు కాంగ్రెస్ వైపు!

- తుమ్మల, మైనంపల్లి, యెన్నం, జిట్టా, రేఖానాయక్ తదితరులు
- ఇద్దరు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యే, ఓ మాజీ ఎమ్మెల్సీ కూడా
- కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలతో సునీల్ కనుగోలు చర్చలు

*హైదరాబాద్, సెప్టెంబరు 8: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు ముమ్మరం చేసింది. ఈ నెల 17న నిర్వహించబోయే సభలో ఇతర పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలను పార్టీలోకి చేర్చుకునేందుకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే బీఆర్ఎసలోని అసంతృప్తులు మొదలుకుని గతంలో కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీల్లో చేరిన వారితోనూ హస్తం పార్టీ కీలక నేతలు టచ్‌లోకి వెళ్లారు.*

వారి విషయంలో వ్యవహరించాల్సిన అంశాలు, హామీలపై లోతుగా చర్చిస్తున్నారు. మొత్తంగా 15 మంది కీలక నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. మాజీ మంత్రి, ఖమ్మం జిల్లా పాలేరు మాజీ ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు తదితర సీనియర్ నేతలు కాంగ్రెస్ సభా వేదికగా ఆ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు అవసరమైన అన్ని ప్రణాళికలనూ కాంగ్రెస్ పూర్తి చేసినట్టు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. తన కొడుకు రోహిత్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి



మండవ వెంకటేశ్వరరావు, ఆసిఫాబాద్ స్థానం నుంచి మరోసారి బీఆర్ఎస్ టికెట్ దక్కని సిటింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్, బీజేపీలో సస్పెన్షన్‌కు గురైన మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన యెన్నం శ్రీనివాసరెడ్డి, మక్తల్ నియోజకవర్గానికి చెందిన సిద్ధార్థ రెడ్డి, భువనగిరి నియోజకవర్గం నుంచి జిట్టా బాలక్రిష్ణారెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డితో పాటు మరికొంత మంది నేతలు ఈ నెల 17న హస్తం గూటికి చేరనున్నట్లు సమాచారం.

### నేతల ఘర్ వాపసీ!

వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్.. గతంలో పార్టీ వీడిన నేతలపైనా దృష్టి సారించింది. వారందరినీ తిరిగి సొంతగూటికి రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగానే కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన కీలక నేతలతో చర్చలు జరిపి, ఒప్పించేలా పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు రంగంలోకి దిగారు. ఈయనతో పాటు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ కూడా కీలక నేతలతో టచ్‌లోకి

- మిగతా 2వ పేజీలో

## విజయభేరికి భద్రత కల్పించండి

### డీజీపీని కలిసిన కాంగ్రెస్ బృందం

**రవీందర్ ఆత్మహత్య కేసులో కేసీఆర్‌పై హత్యానేరం నమోదు చేయాలి: రేవంత్**

**హైదరాబాద్:** ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహించనున్న 'విజయభేరి' సభకు భద్రత కల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు డీజీపీ అంజనీకుమార్‌ను కోరారు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్ర వారం డీజీపీ కార్యాలయంలో అంజనీకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సభకు ఏఐ సీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తదితర కాంగ్రెస్ అతిరథ మహారథులు, లక్షలాది మంది ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలని

2



### కేసీఆర్ ఇచ్చే కమీషన్లకు
## బీజేపీ కక్కుర్తి

**కేసీఆర్‌పై ఒక్క కేసయినా పెట్టారా?**

**బీజేపీ నేత వినయ్‌రెడ్డి చేరిక కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్**

**హైదరాబాద్:** సీఎం కేసీఆర్ ఇచ్చే కమీషన్లకు బీజేపీ కక్కుర్తి పడుతోందని, అందుకే కేసీఆర్ అవినీతి, దోపిడీలను బీజేపీ నేతలు బలపరుస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన బీజేపీ నేత పి.వినయ్‌రెడ్డి శుక్రవారం తన అనుచరులతో కలిసి గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం రేవంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నా బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 'బండి సంజయ్, కిషన్‌రెడ్డి, అరవింద్‌లను అడుగుతున్నా. దేశవ్యాప్తంగా ఐదువేలకు

2



## 21న హైదరాబాద్‌లో రెండోవిడుత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ : కేటీఆర్

**హైదరాబాద్:** ఈ నెల 21న హైదరాబాద్‌లో రెండో విడుత డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహబూద్ అలీ, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న హైదరాబాద్ రెండో దశలో దాదాపు 13,300 ఇండ్లను అందించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా పేదలకు మాత్రమే అందిస్తున్నామని.. డబుల్ బెడ్రూం ఇండ్ల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదన్నారు. లబ్ధిదారులను ఎంపికను ప్రభుత్వ అధికారులకే

2



## 15- 20 గంటల కరెంట్ నిరూపిస్తే రాజీనామా

**ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్**

**ప్రశాంత్‌నగర్ (సిద్దిపేట):** రాష్ట్రమంతటా విద్యుత్ కోతలు ఉన్నాయని, ఎక్కడైనా 15-20 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ చేశారు. విద్యుత్ కోతలపై వివరాలు తెలుసుకునేందుకు తాము భువనగిరి పరిధిలోని ఓ సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్‌ను తీసుకుంటే, ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని సబ్‌స్టేషన్లలోని లాగ్ బుక్‌లను తీసేసుకుందని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి

2

# హోంగార్డు రవీందర్ మృతి

- కాలిన గాయాలతో డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత
- ఉన్నతాధికారుల వేధింపులతోనే రవీందర్ ఆత్మహత్య అంటూ భార్య సంధ్య ఆందోళన
- ఉస్మానియా ఆస్పత్రి వద్ద నిరసనకు దిగిన బంధువులు, హోంగార్డులు
- పలు రాజకీయ పార్టీల నేతల సంఘీభావం
- సాయంత్రం వరకు ఉద్రిక్తత.. ఉన్నతాధికారుల హామీతో ఆందోళన విరమణ

**హైదరాబాద్:** జీతం కోసం వెళ్తే అధికారులు అవమానించారంటూ ఆత్మహత్యాయత్నం చేసిన హోంగార్డు రవీందర్ డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం కన్ను మూశారు. గోషామహల్‌లోని హోంగార్డ్స్ కమాండెంట్ కార్యాలయం వద్ద మంగళవారం పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న రవీందర్‌కు 55 శాతం కాలిన గాయాలైన విషయం తెలిసిందే. ఆయనకు తొలుత ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అందించగా.. మెరుగైన చికిత్స కోసం డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతదేహాన్ని ఉస్మా నియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. రవీందర్ భార్య సంధ్య, కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రి



ప్రాంగణంలో ధర్నాకు దిగడంతో రోజంతా ఉద్రిక్తత చోటు చేసుకుంది.

**వేతనం కోసం వెళ్లి.. ఆందోళనకు గురై..:** మృతుడి కుటుంబీకుల కథనం ప్రకారం.. హైదరాబాద్

- మిగతా 2వ పేజీలో

## షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు



- లోక్‌సభతోపాటు జరుగుతాయనే భ్రమల్లో ఉండొద్దు: కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌తో బీజేపీకి ఎట్టిపరిస్థితుల్లో పొత్తు ఉండదు
- కేసీఆర్, బీఆర్ఎస్‌లను ఓడించాలనే కసి బీజేపీ శ్రేణుల్లో కనిపిస్తోంది
- 17న హైదరాబాద్ విమోచన సభకు కేంద్రమంత్రి అమిత్ షా
- ఈ నెల 26 నుంచి 3 ప్రాంతాల నుంచి బీజేపీ బస్సుయాత్రలు
- వచ్చే నెల 14న హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ ఉంటుందని వెల్లడి

- 2వ పేజీలో

## సీఎం కేసీఆర్.. స్ట్రాంగ్ పొలిటీషియన్

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యలు

పుదుచ్చేరిలో 20 మంది ఐఏఎస్‌లతో పనిచేయిస్తున్నా..

ఇక్కడ మాత్రం ఐఏఎస్‌లు రారు

గవర్నర్‌గా ఐదో ఏడాదిలో అడుగిడుతున్న సందర్భంగా

కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరించిన తమిళిసై

2

## ఎమ్మెల్యేగా ప్రమాణం చేసే అవకాశం కల్పించండి

### గవర్నర్ డాక్టర్ తమిళిసైకి బీజేపీ నేత డీకే అరుణ వినతి

**హైదరాబాద్:** ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం తనకు కల్పించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తీర్పు, ఈసీ ఇచ్చిన ఆదేశాల మేరకు తనతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించేలా చూడాలన్నారు. శుక్రవారం ఈ మేరకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావుతో కలిసి అరుణ వినతిపత్రం సమర్పించారు. ఈసీ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన రాజపత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. గద్వాల అసెంబ్లీ స్థానానికి సంబంధించిన పరిణామాల



గురించి అడిగి తెలుసుకున్న గవర్నర్, అరుణతో ప్రమాణస్వీకారం చేయించేలా అసెంబ్లీ కార్యదర్శి, స్పీకర్‌తో మాట్లాడతానని చెప్పినట్టు బీజేపీ వర్గాల సమాచారం.

## కేసీఆర్ అవకాశం ఇస్తారనే నమ్మకముంది: పల్లా

**జనగామ సీటుపై వారంలో ప్రకటన**



**రఘునాథపల్లి (జనగామ):** జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేదానిపై వారంలో స్పష్టత వస్తుందని, సీఎం కేసీఆర్ తనకు అవకాశం ఇస్తారనే నమ్మకం ఉందని ఎమ్మె ల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శాసన సభ్యుడి గా అవకాశం దక్కితే జనగామ నియోజకవర్గాన్ని గజ్వేల్, సిద్దిపేటస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. పల్లాకు మద్దతుగా జనగామ జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ ఫంక్షన్ హాల్‌లో నర్మెట, తరి గొప్పుల మండలాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పల్లా హాజరు కావాల్సి ఉంది. అయితే హైదరాబాద్ నుంచి బయల్దేరారు... త్వరలోనే చేరుకుంటారని నాయకులు పలుమార్లు ప్రకటించారు. తాను సమావేశంలో పాల్గొనేందుకు బయల్దేరానని, అయితే సీఎం కేసీఆర్ ఫోన్ చేసి అత్యవసర పని ఉందని చెప్పడంతో రాలేకపోతున్నట్లు పల్లా స్థానిక నేతలకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. కాగా, పల్లా మాటల్ని మొబైల్ ఫోన్ ద్వారా స్థానిక నేతలు మైక్‌లో విన్పించారు. సమావేశం ఏర్పాటుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మందలించడంతోనే పల్లా వెనుదిరిగి వెళ్లిపోయారని వాట్సాప్ గ్రూపులలో ప్రచారమైంది. ఓ వైపు ఇప్పటికే పల్లాకు అవకాశమివ్వొద్దంటూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తుండగా..మరోవైపు ఇంకోవర్గం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని, నాగపురి కిరణ్‌గౌడ్‌కు టికెట్ ఇవ్వాలని మరోవర్గం కోరుతుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 9 సెప్టెంబరు, 2023

## షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు

**హైదరాబాద్:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతోపాటే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఉంటాయనే భ్రమల్లో ఎవరూ ఉండొద్దని.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగానే జరుగుతాయని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఓడించాలనే కసి, పట్టుదల బీజేపీ నాయకులు, కార్య కర్తల్లో స్పష్టంగా కనిపిస్తోందని.. బీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీకి ఎలాంటి పొత్తు ఉండబోదని చెప్పారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాల యంలో జరిగిన బీజేపీ పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్–బీజేపీ మధ్య స్నేహం లేదని, ఉండబోదని.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**పార్టీలో మార్పు కనిపిస్తోంది..:** గతంలో తాను ఉమ్మడి ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికి, ఇప్పుడున్న పార్టీకి ఎంతో మార్పు కనిపిస్తోందని రాష్ట్ర పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, ఎంపీ ప్రకాశ్ జవదేకర్ చెప్పారు. బీఆర్ఎస్‌పై పోరాడి కచ్చితంగా గెలుపొందాలనే పట్టుదల బీజేపీ శ్రేణుల్లో కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కావని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారని.. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## 21న హైదరాబాద్‌లో రెండోవిడుత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించామని, లబ్ధిదారుల ఎంపికకు కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లో గృహలక్ష్మి పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. పథకంలో భాగంగా ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

## కేసీఆర్ ఇచ్చే కమీషన్లకు బీజేపీ కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి)

పైగా ఈడీ కేసులు పెట్టా రు. లక్షకు పైగా ఐటీ కేసులు నమోదు చేశారు. వేలాది కేసులను సీబీఐ విచారిస్తోంది. కానీ, కేసీఆర్‌పై ఎందుకు కేసులు పెట్టడం లేదు. మోదీ నుంచి అమిత్‌షా వరకు, బండి సంజయ్ నుంచి జవదేకర్ వరకు ప్రతి ఒక్కరూ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని అంటున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?'అని నిలదీశారు.

**కేసీఆర్ రూ.లక్ష కోట్లు దోచుకున్నారు**

కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గానికి రూ.50 కోట్లు చొప్పు న రూ.500 కోట్లు ఖర్చు పెట్టాలని చూస్తున్నారని రేవంత్ ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు జమిలీ ఎన్నికల పేరుతో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రయత్నిస్తున్నాయని, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి వచ్చినా ఈసారి కాంగ్రెస్ గెలుపును ఆపలేరు అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్‌తో పాటు ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15- 20 గంటల కరెంట్ నిరూపిస్తే రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)


కేసీఆర్ డబ్బులను నమ్ముకున్నారని, తాము మాత్రం ప్రజలను నమ్ముకున్నామని చెప్పారు. శుక్రవారం సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలలో రహదారులు మాత్రమే అభివృద్ధి చెందాయని, ప్రజలు మాత్రం అభివృద్ధి చెందలేదని కోమటిరెడ్డి విమర్శించారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని బతకలేని తెలంగాణగా మార్చారన్నారు. ఎన్నికల కోసం దళితబంధు, బీసీ బంధులను ప్రకటిస్తూ సొంత పార్టీకి చెందిన వారి కుటుంబసభ్యులకే లబ్ధి చేకూరుస్తున్నారని, ఈ బంధులతో కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందని చెప్పారు. హోంగార్డు రవీందర్ మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు.

**కాంగ్రెస్‌లో అసంతృప్తి లేదు**

కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని కోమటిరెడ్డి అన్నారు. పదవులు తనకు కొత్తకాదని వ్యాఖ్యానించారు. 17న కొంగరకలాన్‌లో జరిగే కాంగ్రెస్ సభలో కర్ణాటక తరహాలో ఐదు గ్యారంటీ పథకాలను సోనియాగాంధీ ప్రకటించనున్నట్లు తెలిపారు.

## సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమేనా

### వరంగల్ పోలీసు కమిషనర్‌కు ఎమ్మెల్యే రఘునందన్ సవాల్



**కేయూ క్యాంపస్:** కాకతీయ వర్సిటీ పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొట్టించారని, పైగా తాము కొట్టలేదని వరంగల్ పోలీస్ కమి షనర్ సమర్థించుకోవటంపై బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై లైడిటెక్టర్ పరీక్షలు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణకు సిద్ధమేనా? అని సీపీకి సవాల్ విసిరారు. ఈ నెల 5న క్యాంపస్‌లోని ప్రిన్సిపాల్ ఆఫీస్ వద్ద విద్యార్థి నాయకులు ఆందోళన చేయగా పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ సమయంలో తమను పోలీసులు కొట్టారని విద్యా ర్థులు జడ్జి ఎదుట తెలిపారు. కాగా, ఆ విద్యార్థి నాయకులను శుక్రవారం రఘునందన్‌రావు కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలో పరామర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదై ఉన్న వీసీపై విచారణ జరపాల్సింది పోయి, ఆయనతో కలసి సీపీ ప్రెస్‌మీట్ నిర్వహించటమేమిటని ప్రశ్నించారు. వీసీ, పీహెచ్‌డీ అవకతవకల వ్యవహారాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పోలీసుల, ప్రభుత్వ వైఖరికి నిరసనగా 12న వరంగల్ జిల్లా బంద్ చేపట్టినట్లు తెలిపారు. కాగా, పోలీసులు తమని అరెస్ట్‌చేసి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొట్టించారంటూ విద్యార్థులు గవర్నర్ తమిళిసైని కలిసి ఫిర్యాదు చేశారు.

## నేడు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు శిక్షణ

**హైదరాబాద్:** బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులకు సంస్థాగత అంశాలపై శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ సీనియర్ నాయకుడు కొప్పుల రాజు తదితరులు హాజరవుతారని వెల్లడించారు.

# భద్రత కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. డీజీపీని కలిసిన వారిలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కాంగ్రెస్ నేతలు అంజన్‌కుమార్ యాదవ్, బలరాం నాయక్, మల్లు రవి తదితరులున్నారు. రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జీతాలు రాక ఆత్మహత్య చేసుకున్న రవీందర్ ఘటన గురించి డీజీపీ అంజనీకుమార్‌తో మాట్లాడామని, ఇది రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్య కాబట్టి సీఎం కేసీఆర్‌పై హత్యానేరం నమోదు చేయాలని కోరినట్టు చెప్పారు. ఈనెల 16,17 తేదీల్లో తాజ్‌కృష్ణ హోటల్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు జరుగుతాయని, 17న విజయభేరి సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు భద్రత కల్పించాలని, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని డీజీపీని కోరినట్టు చెప్పారు.

**ప్రభుత్వ హత్యే: సీఎం కేసీఆర్‌కు రేవంత్ బహిరంగ లేఖ**

తాను పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి జాతీయ స్థాయిలో ప్రాధాన్యత పెరిగిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. అధిష్టానంతో కొట్లాడి రాష్ట్ర నాయకులకు పదవులు తెస్తున్నానని, గతంలో ఎన్నడూ జరగని కార్య క్రమాలు ఈ రెండేళ్లలో జరిగాయన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడు తూ గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి వెళ్లిపోతే ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాల్లో సీడబ్ల్యూసీ సమావేశాలు పెట్టకుండా ఇక్కడ పెడుతున్నా రంటేనే తెలంగాణకు కాంగ్రెస్ ఎంతటి ప్రాధాన్యం ఇస్తుందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. రెండునెలలుగా జీతాలు లేక హోంగార్డు రవీందర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అది ముమ్మాటి కీ ప్రభుత్వం చేసిన హత్యేనని టీపీసీసీ అధ్యక్షు డు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రేవంత్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. కనీసం రవీందర్ ఆత్మహత్యపై ఒక్క మంత్రి, ఒక్క అధికారి కూడా స్పందించకపో వడం దారుణమని, తెలంగాణ ప్రభుత్వ నిర్వాకం కారణంగానే హోంగార్డులు మనోవేదనను అనుభ విస్తున్నారని తెలిపారు. వారి ఉద్యోగా లను క్రమబద్ధీకరిస్తామని 2017లో అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీకే ఇప్పటివరకు దిక్కు లేకుండా పోయిందని విమర్శిం చారు. వెంటనే హోంగార్డుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయా లని, ఆత్మహత్యకు పాల్పడిన రవీందర్ కుటుంబాన్ని ప్రభు త్వం అన్నివిధాలుగా ఆదుకోవా లని, రూ.25 లక్షల పరిహా రం చెల్లించాలని కేసీఆర్‌కు రాసిన లేఖలో రేవంత్ కోరారు.

## 15 మంది నేతల చూపు కాంగ్రెస్ వైపు!

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తున్నారు. ఇందులో భాగంగానే ఇద్దరు మాజీ ఎంపీలు, ఒక మాజీ ఎమ్మెల్యే, మరో మాజీ ఎమ్మెల్సీతోనూ మంతనాలు జరిపినట్టు సమాచారం. అయితే గతంలో ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించిన వారు ఈ సారి ఎమ్మెల్యే టికెట్ కోరుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు కూడా సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నేత బండి రమేషతోనూ కాంగ్రెస్ టచ్‌లోకి వెళ్లింది. స్థానికంగా మంచి పట్టు ఉండడంతో ఆయనతో పాటు అనుచరులు కూడా పార్టీ మారితే.. లాభం చేకూరుతుందని అధిష్ఠానం భావిస్తోంది. కాగా హైదరాబాద్ వేదికగా వచ్చే వారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) రెండ్రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పార్టీ అగ్రనేతలంతా రాష్ట్రానికి రానున్నారు. ఆ సమావేశాల వేదికగానే కాంగ్రెసలోకి చేరికలను ముమ్మరం చేయాలని రాష్ట్ర పార్టీ నేతలు ప్రణాళికల్లో మునిగిపోయారు.

# సీఎం కేసీఆర్.. స్ట్రాంగ్ పొలిటీషియన్

**హైదరాబాద్:** 'ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా స్ట్రాంగ్ పొలిటీషియన్ (బలమైన రాజకీయవేత్త). రాజకీయాల్లో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. గవర్నర్‌గా నా నాలుగేళ్ల పదవీ కాలానికి ముందు అలాంటి సీఎంను చూడలేదు. ఆయన్ను చూసిన తర్వాత ఎన్నో విషయాలు నేర్చుకున్నా. చాలా అంశాలను పరిశీలించా. నేర్చుకోవడానికి చాలా దొరికింది..' అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. 'సీఎం కేసీఆర్‌తో పనిచేస్తే దేశంలో ఏ సీఎంతోనైనా పనిచేయగలుగుతా.., నా ఫోన్లను ట్యాప్ చేస్తున్నారు..' అంటూ గతంలో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలకు కట్టుబడి ఉంటారా? అని జర్నలిస్టులు ప్రశ్నించగా ఆమె పైవిధంగా స్పందించారు. అప్పట్లో అనుమానాలుండడంతో అలా చెప్పినట్టు వివరించారు. తాను పదేపదే పాత వివాదాల్లోకి వెళ్లాలనుకోవడం లేదని, కొంత సత్సంబంధాలు అవసరమని అన్నారు. ప్రధాని రాష్ట్రానికి వస్తే సీఎం ఎందుకు వెళ్లరని ప్రశ్నించారు. కేంద్రంతో సత్సంబంధాలు అవసరమని అన్నారు. రాష్ట్ర గవర్నర్‌గా ఐదో ఏడాదిలో అడుగిడుతున్న సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో కాఫీ టేబుల్ బుక్‌ను ఆమె ఆవిష్కరించారు. జాతీయ విద్యా విధానంపై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు బదులిచ్చారు.

**తెలంగాణలో కొన్ని పథకాలు చాలా భేష్**

'తెలంగాణలో కొన్ని పథకాలు చాలా బాగున్నాయి. అయితే తెలంగాణ ప్రత్యేక పరిస్థితుల్లో ఏర్పాటైనందున, ఆ ఆకాంక్షలన్నీ నెరవేరేలా ప్రభుత్వం కష్టపడి పనిచేయాలి. రాజ్‌భవన్, ప్రగతిభవన్ మధ్య దూరాన్ని ఎన్నడూ చూడలేదు. రెండూ చాలా దగ్గరగానే ఉన్నాయి. ఎన్ని కిలోమీటర్ల దూరం ఉందో నేను కొలిచి చూడను. ప్రతి విషయంలో నేను వేలు పెట్టను. కొన్ని సార్లు ప్రభుత్వం నుంచి మద్దతు లభించి, మరి కొన్ని సార్లు లభించకపోయినా నా బాధ్యతలను నిర్వర్తిస్తున్నా. ప్రభుత్వం నుంచి నాకు ఆహ్వానం ఉంటే గౌరవించి వెళ్తా.

**ఆర్టీసీ బిల్లుపై త్వరలో నిర్ణయం**

విభేదాలతో బిల్లులను పాస్ చేయట్లేదన్నది పూర్తిగా అవాస్తవం. నేను బిల్లులన్నీ చదివి న్యాయ సలహా తీసుకుంటా. చిన్న లోపం ఉన్నా సరిచేయాలని కోరతా. కొన్ని



బిల్లులు పాస్ అయ్యాయి. కొన్ని బిల్లుల్లో లోపాలుంటేనే పాస్ చేయలేదు. ఆర్టీసీ బిల్లుపై కొన్ని అనుమానాలుంటే నివృత్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరా. ఆ బిల్లు గురువారం న్యాయశాఖ నుంచి రాజ్‌భవన్‌కు తిరిగి వచ్చింది. పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటా. ప్రజల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణే నా ధ్యేయం. నాకంటూ ఓ భావజాలం ఉన్నా విముక్తతో వ్యవహరించడం లేదు. ఒకవేళ నేను ప్రభుత్వంతో పోరాటం చేసినా అది ప్రజల కోసమే. నా సలహాలను సానుకూల దృక్పథంతో చూడాలి..' అని తమిళిసై సూచించారు.

**కోర్టు కేసులతో కట్టడి చేయలేరు**

'నేను సవాళ్లకు, ప్రతిబంధకాలకు భయపడను. కోర్టు కేసులు, ప్రొటోకాల్ ఉల్లంఘనలు, కువిమర్శలతో నన్ను కట్టడి చేయలేరు. ఈ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ పరిరక్షకురాలిగా నా విధులు, బాధ్యతలను నిర్వర్తిస్తా. ప్రజల విజయమే నా విజయం. ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం నా శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా. తెలంగాణ ప్రజలతో నా బంధం అసాధారణమైనది. సవాళ్లు ఎదురైనా ఇక్కడి ప్రజలకు సేవ చేయాలని బలంగా కోరుకుంటున్నా. మళ్లీ క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించే విషయంలో దైవ నిర్ణయాన్ని అనుసరిస్తా. అయితే నాకు రిటైర్మెంట్ అనే పదం నచ్చదు. ప్రజాసేవను కొనసాగిస్తా. ఎక్కడున్నా తెలంగాణ ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తా. నేను పుట్టింది, తెలంగాణ ఆవిర్భవించింది ఒకే రోజు..' అని గవర్నర్ గుర్తుచేశారు

**పుదుచ్చేరిలో ప్రతినెలా ప్రజా దర్బార్**

'నేను ఏ పనిని ప్రారంభించినా పుదుచ్చేరి సీఎస్ అన్ని రకాలుగా విజయవంతం చేసేందుకు ప్రయత్నిస్తారు. పుదుచ్చేరిలో 20 మంది ఐఏఎస్ అధికారులతో పనిచేయిస్తున్నా. అక్కడ ప్రతి నెలా 15న రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తాం. అన్ని శాఖల అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడికి వచ్చే ప్రజలను కలుసుకుంటారు. ఇక్కడ అలా చేస్తే రాజకీయంగా చూస్తారు. తెలంగాణలో నేను ఎక్కడికైనా వెళ్తే ఐఏఎస్ అధికారులు రారు..' అని అన్నారు.

**వైద్యం ప్రతి ఒక్కరికీ అందాలి**

'తెలంగాణ వైద్య రంగానికి హబ్‌గా మారిందనడంతో నేను విభేదించను. రాష్ట్రం బాగానే పనిచేసింది. కానీ ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. ప్రతి ఒక్కరికీ వైద్యం అందుబాటులోకి ఉండాలి. కొన్ని ఆస్పత్రులు మెరుగైనా, ఇంకా కొన్ని మెరుగు కావాల్సి ఉంది. నేను ఉస్మానియా వైద్య కళాశాలకు వెళ్లి చూస్తే చాలా సమస్యలు కనిపించాయి. ఆయుష్మాన్ భారత్, ఇతర గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రజలకు అనుకున్నంతగా చేరడం లేదు..' అని చెప్పారు.

**పరిశీలనలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం**

'గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని నిర్దిష్ట అర్హతలుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఆమోదిస్తా. ఇందుకు కొన్ని అర్హత ప్రమాణాలుంటాయి. గతంలో సామాజిక సేవ కేటగిరీలో ఒకరి అభ్యర్థిత్వానికి అర్హతలు లేకుంటే ఆమోదించలేదు. ప్రభుత్వం అతని స్థానంలో మరొకరిని ప్రతిపాదిస్తే వెంటనే ఆమోదించా. ప్రతిపాదనల పరిశీలనకు కొంత సమయం కావాలి. తక్షణమే ఎవరూ ఆమోదించరు. జాప్యం చేయాలనేది ఉద్దేశం కాదు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి..' అని గవర్నర్ తెలిపారు.

**సనాతన ధర్మంలో మంచి విషయాలూ ఉన్నాయి**

'సనాతన ధర్మాన్ని గణనీయ సంఖ్యలో ప్రజలు అనుసరిస్తున్నారు. ఆ వర్గం వారిని అవమానించడం తగదు. సనాతన ధర్మం అంటే కేవలం కులాల విభజన మాత్రమే కాదు. ఇంకా చాలా మంచి అంశాలూ ఉన్నాయి. రాజకీయ ప్రయోజనం కలుగుతుందని 50 ఏళ్లుగా అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. దీపావళి, కృష్ణ జయంతి వంటి హిందూ పండుగలకు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలపరు..' అని విమర్శించారు.

# హోంగార్డు రవీందర్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

పాతబస్తీలోని రక్షాపురం ప్రాంతానికి చెందిన రవీందర్ (38) చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నారు. తనకు జీతం రాకపోవడంతో రవీందర్ మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు హోంగార్డ్స్ కమాండెంట్ కార్యాల యానికి వెళ్లి వాకబు చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేసే ఏఎస్సై నర్సింగ్‌రావు, కానిస్టేబుల్ చందు చులకనగా మాట్లాడటంతో రవీందర్ ఆవేదనకు లోనయ్యారు. ఆ కార్యాలయం ముందే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

**ఆస్పత్రి వద్ద ఆందోళనతో..:** పోలీసులు రవీందర్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించగా.. ఆయన భార్య, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసు అధికా రుల వేధింపులతోనే రవీందర్ ఆత్మహత్యకు పాల్ప డ్డారని ఆరోపించారు. బాధ్యులైన ఇద్దరు పోలీసుల ను ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. తన భర్త మృతిపై కనీస సమాచారం ఇవ్వకుండా మృతదేహా న్ని ఉస్మానియా మార్చురీకి తరలించడం ఏమిటని, తన భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించారా? అనే సందేహాలు వస్తున్నాయని సంధ్య ఆరోపించారు. ఆమెకు సంఘీభావంగా రక్షాపురం బస్తీవాసులు, హోంగార్డులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రి వద్దకు చేరు కున్నారు. దీనితో ఉద్రిక్తత నెలకొంది. చివరికి డీసీపీ లు సునీల్‌దత్, కిరణ్ ఖేర్, ఏసీపీ బాల గంగిరెడ్డి తదితరులు సంధ్యతో మాట్లాడి.. త్వరలో డీజీపీ వద్ద కు తీసుకెళ్లి న్యాయం చేస్తామని, పోలీసు విభాగంలో ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సంధ్య ఆందోళన విరమించారు. వైద్యులు పోస్టు మార్టం అనంతరం రవీందర్ మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. శనివారం రక్షాపురంలో అంత్యక్రియలను నిర్వహించనున్నారు.

**ఇద్దరు పోలీసులపై కేసు నమోదు:** రవీందర్ ఆత్మహత్యపై భార్య సంధ్య చేసిన ఫిర్యాదు మేరకు షాహినాయత్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంధ్య ఆరోపణల మేరకు హోంగార్డ్స్ కమాండెంట్ కార్యాలయంలోని ఏఎస్సై నర్సింగ్ రావు, కానిస్టేబుల్ చందులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్ తెలిపారు.

**రవీందర్ కుటుంబాన్ని ఆదుకోవాలి: రాజకీయ పక్షాలు:** ఉస్మానియా ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగిన రవీందర్ భార్య సంధ్యకు పలువురు రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, నేతలు మల్లు రవి, అంజన్‌కుమార్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, సీపీఐ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తదితరులు ఆమెకు బాసటగా నిలిచారు. రవీందర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రూ.25 లక్షలు ఆర్థిక సాయం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.2 లక్షలు ఆర్థికసాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. ఇక కేఏ పాల్ రూ.3.1 లక్షల చెక్కును సంధ్యకు అందించి ఓదార్చారు. హోంగార్డు రవీందర్ ఆత్మహత్య బాధాకరమని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వేర్వేరు ప్రకటనల్లో ఆరోపించారు. హోంగార్డులకు సకాలంలో జీతాలిస్తే ఈ దుస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు. రవీందర్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హోంగార్డు రవీందర్ మృతికి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. హోంగార్డులను రెగ్యుల రైజ్ చేస్తామని కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని మండిపడ్డారు. రవీందర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఆ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఐదోరోజు బీజేపీ ఆశావహుల దరఖాస్తులు 621



**హైదరాబాద్:** బీజేపీ టికెట్ ఆశావహుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం అత్యధికంగా 621 మంది వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నా రు. ఇప్పటిదాకా 1,620 దరఖాస్తులు అందినట్టు పార్టీవర్గాల సమాచారం. వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో పోటీ చేసేందుకు ఆశావహుల నుంచి బీజేపీ దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం మహబూబ్‌నగర్ అసెంబ్లీ టికెట్ కోసం మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, వేములవాడ టికెట్ కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు కుమారుడు డాక్టర్ వికాస్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణకు రెండురోజులే మిగిలి ఉన్నాయి. శని, ఆదివారాల్లో ముఖ్యనేతలు దరఖాస్తులు ఇవ్వనుండటంతో పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఆశావహుల తాకిడి పెరగవచ్చని భావిస్తున్నారు.

# చీరప్ భారత్ పోస్టర్ ఆవిష్కరించిన చిన్న జీయర్ స్వామి

ఈనాటి సమాజంలో చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ కూడా వారి వారి పనుల ఒత్తిడి వల్ల మానసిక మరియు శారీరక రుగ్మతలకు గురవుతూ సంతోషకరమైన జీవితాన్ని గడపలేకపోతున్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడే మార్గం కేవలం కళల ద్వారానే సాధ్యమవుతుందని భావించి సిరిమవ్వ ఆర్ట్స్ బృందం వారు ఒక కొత్త కాన్సెప్ట్ చీరప్ భారత్ (Invoking inner happiness) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిరి మువ్వా ఆర్ట్స్ వారు 6 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు వయస్సు గల వారికి ఉచితంగా నృత్య కళకళలలో శిక్షణ ఇచ్చి వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా వారికి మెగా డాన్స్ షో ద్వారా కొన్ని వేల మంది ప్రేక్షకుల ముందు ఆ నృత్యాన్ని ప్రదర్శించే అవకాశాన్ని కలపిస్తున్నారు. గతంలో వీరు 5 సీజన్లో నిర్వహించారు ఆరో సీజన్లో భాగంగా ఈరోజు చీరప్ ఇండియా లోగోను చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వారి యొక్క ఆశ్రమంలో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ ఒక మనిషిలోని సంతోషాన్ని బయటకి తీసుకురావడం సాధారణంగా జరిగే పని కాదు కానీ ఒక కళ ద్వారా మాత్రమే ఆ సంతోషాన్ని బయటకు తీసుకురాగలం. ఇది చాలా మంచి కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని మనసారా కోరుకుంటూ ఈ లోగోను నా చేతుల మీదుగా లాంచ్ చేస్తున్నందుకు సంతోషంగా ఫీల్ అవుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిరిమువ్వ ఆర్ట్స్ డైరెక్టర్స్ వై. మధుసూదన్ రావు, వై. తులసి ప్రముఖ అంతర్జాతీయ మెజీషియన్ సామల వేణు, హైందవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, డాన్స్ మాస్టర్ ధావన్ మరియు తదితరులు.






## సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న బిజెపి మహిళ నాయకురాలు కీర్తిరెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి .. జూబ్లీహిల్స్ బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి తో కలిసి మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్. అంబర్ పేట్ లోని నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతం నందు పాల్గొని, పసుపు కుంకుమలు స్వీకరించడం జరిగింది.

## పల్లె కోయిలమ్మ రాజేశ్వరికి నంది పురస్కారం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) నగరంలోని బొగ్గుల కుంటలో తెలంగాణ సారస్వతిక పరిషత్ ఆధ్వర్యంలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ వారు కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణం వందే జగద్గురుమ్ కార్యక్రమం పురస్కరించుకుని అందులో భాగంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన నంది పురస్కారాలను అందచేశారు. వందమంది పరిశీలనలో పది మందిని ఎంపిక చేయగా రాజేశ్వరి ఎంపిక కావడం గమనహారం. జగద్గిరిగుట్ట నివాసి పల్లె కోయిలమ్మ తెలంగాణ ఉద్యమ కవి, గాయని పల్లె రాజేశ్వరికి నంది పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ మరో పక్క కుటుంబ బారాన్ని మోస్తూ సామాజిక సేవా రంగంతో పాటు తన గొంతు ద్వారా సామాజిక స్పృహ కలిగించే పాటలు పాడుతూ పల్లె కోయిల బిరుదు పురస్కారం పొంది తన సేవా, సామాజిక స్పృహను పుణికి పుచ్చుకున్న తన కొడుకు తెలంగాణ ఉద్యమంలో ముందు వరసలో పాల్గొన్నారని, ఉద్యమ ఉధృతిలో తన ప్రాణాలను సైతం తృణాయప్రాయంగా బలిదానం చేసుకున్న కోడుకు దుఖాన్ని పంటి బిగువున భిగపట్టి కొడుకు ఆశయ సాధన కొనసాగిస్తూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వచ్చిన తరువాత బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తూ నేడు అంతర్జాతీయ స్థాయిలో పల్లె కోయిల రాజేశ్వరి పటేల్ కు నంది అవార్డు అందుకున్ననందులకు ఆనందిస్తూ సంతోషం వ్యక్త పరుస్తూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గా మాధవరం కృష్ణారావు ప్రకటించిన సందర్బంగా వలవల నాయుడు ఆధ్వర్యంలో కూకట్ పల్లి కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ ఆరోరా అధ్యక్షతన మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతూ బొకే అందజేశారు. ఈ కార్యక్రమం లో కే పాపారాయుడు, సత్యనారాయణ, తులసి, కిరణ్, శ్రీనివాస్, సతీష్, ఎడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్ కర్రి సంధ్యారెడ్డికి అభినందనలు తెలిపిన డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆస్ట్రేలియాలోని న్యూసౌత్ వేల్స్ రాష్ట్రం సిడ్నీ నగరంలోని స్టాల్ఫీల్డ్ పురపాలక సంఘం డిప్యూటీ మేయర్ గా తొలిసారి తెలుగు మహిళ కర్రి సంధ్యా రెడ్డి (శాండీరెడ్డి) గురువారం ఎన్నికైన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ పదవిని చేపట్టిన తొలి భారతీయ సంతతి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. ఆమె ఎన్నిక తెలుగు రాష్ట్రా లకు గర్వకారణమని పేర్కొన్నారు. సంధ్యారెడ్డి స్టాల్ఫీల్డ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక కావడంపై బి ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, మరియు ఇతర నేతలు అభినందనలు తెలిపారు.

## కుస్తీవీరుడు అఖిల్ కు డిప్యూటీ మేయర్ అభినందనలు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌లో లాలా పహెల్వాన్ తాలిమ్ దంగల్ కమిటీ నిర్వహించిన రెజ్లింగ్ (కుస్తీ / దంగల్) సూపర్ హెవీ వెయిట్‌లో మాస్టర్ పి.అఖిల్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. లాలా పహెల్వాన్,బాలాజీ సింగ్ పహెల్వాన్ మెమోరియల్ రెజ్లింగ్ టోర్నమెంట్ 2023-24 లో లాలా కేసరి 2023 అవార్డును అఖిల్ కుమార్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ప్రధాన కార్యాలయంలో బిఆర్ఎస్ కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి లాలా కేసరి దంగల్ మాస్టర్ పి.అఖిల్ కుమార్‌ను అభినందించారు. బొకే అందించి, టైటిల్ సాధించినందుకు ప్రశంసించారు. కుస్తీలో కొనసాగి భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని సూచించారు. తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.




## ఎస్‌ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి: రవి నాయక్

సికింద్రాబాద్ తార్నాక సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకుల పై జరిగిన దాడిని ఉస్మానియా యూనివర్సిటీ సంఘాలు ఐక్యంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం దాడికి పాల్పడిన ఏబీవీపీ దుండగుల దిష్టిబొమ్మను ఓయూ ఆర్ట్స్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ లెనిన్, సత్య మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేతకాక ,పోరాడేవారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు అడ్డుకునేందుకు ఎబివిపి కుట్రతోనే దాడికి పాల్పడిందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ తల పగలగొట్టి, కర్రలతో తీవ్రంగా దాడి చేయడం భాదాకరం అన్నారు. దాడికి పాల్పడిన ఏబీవీపీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలిని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేక పక్కా ప్రణాళికతో దాడి చేశారన్నారు. ప్లీనరీ ఎర్పాట్లలలో భాగంగా జెండాలు, బ్యానర్స్ కడుతుంటే కావాలని గోడవ సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని పులిపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్యూ ఓయూ అధ్యక్షులు సుమంత్, ఆజాద్, శ్రీనాథ్ మనోజ్ ఉమేష్ సంతోష్ పాల్గొన్నారు.

# సమస్యలు లేని డివిజన్‌గా కూకట్‌పల్లిని అభివృద్ధి చేశాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి కూకట్ పల్లి డివిజన్లోని శుక్రవారం ఏబీవీ పురం, మైత్రి నగర్, విజ్ఞాన్ పురి కాలనీలోని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కూకట్ పల్లి డివిజన్ లో జరిగిన అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పూలమాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి తన పుట్టిన ఊరని, చిన్ననాటి నుండి తన ఊరు రుణం ఏ విధంగా తీర్చుకుందామని అనుకుంటే ఆ రాముడు దయవల్ల రామాలయ పునర్నిర్మాణం, అలాగే కూకట్ పల్లి గ్రామంలోని చిత్తారమ్మ దేవాలయంతో పాటు అన్ని మతాలవారికి తన వంతు సహాయం చేసే స్థితికి తీసుకురావడం నా అదృష్టమ అన్నారు. అలాగే కూకట్ పల్లి డివిజన్ లోని అన్ని మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకున్నామని, పాదయాత్రలో ఏమైనా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించుకుని ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రశాంత్ నగర్ లోని రూ.2.50 కోట్ల రూపాయలతో నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే ప్రారంభించారు.

## మేడిపల్లి పిఎస్ పరిధిలో తప్పిపోయిన బాలిక... ఆచూకీ కోసం వెతుకులట



మేడిపల్లి సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే): అన్నపూర్ణ వైఫ్ ఆఫ్ రాజు వయసు 35 సంవత్సరాలు కులం పద్మశాలి వీరు బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీలో నివసిస్తూ ఉంటారు. స్వగ్రామం సంగయ్యపేట్, మెదక్ డిస్టిక్ ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు ఈమె పెద్ద కూతురు సాదుల సప్న, ఈమె వయసు 18 సంవత్సరాలు సేల్స్ గర్ల్ గా మాంగల్య షాపింగ్ మాల్ పిర్జాదిగూడలో పనిచేస్తుంది. ఈమె 6/9/2023 రోజు మధ్యాహ్నం 12 గంటలకు తన సోదరుడు రాహుల్ తో కలిసి షాప్ కు వెళ్తున్నానని చెప్పి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. స్వప్న వాళ్ళ తల్లి అన్నపూర్ణ తెలిసిన ప్రదేశాలకు వెళ్లి వెతికిన ప్రయోజనం లేకపోవడంతో 7/9/2023 మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసింది. మేడిపల్లి ఎఎస్ఐ జే.నరసింహారెడ్డి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి అమ్మాయి కోసం గాలింపు చేర్యలు చేపట్టారు. ఆచూకీ తెలిసినవారు మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలుపగలరని వివరించారు.

## మట్టి ప్రతిమలనే వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ,సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) : పూజల్లో ప్రథమ పూజ అందు కునే అధినాయకుడు గణనాథు డు. వినాయక చవితి నవరా త్రుల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి యేటా జరుపుకొంటున్నాం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గణనా థుడి ఉత్సవాల్లో పాల్గొనేందు కు ఆసక్తి చూపుతారు. రంగు లు, రసాయనా లతో తయారు చేసిన వినాయ క ప్రతిమలను నీటిలో నిమజ్జ నం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుంది, దీంతో పర్యావ రణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుందని ఆయన అన్నారు. పీర్జాదిగూడ మున్సిప ల్ కార్పొరేషన్ పరిధిలో మట్టి వినాయకులను నెలకొల్పేలా ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టింది గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్బంగా పర్యావరణానికి హానిచేసే "ప్లాస్టర్ అఫ్ పారీస్"కు ప్రత్యా మ్నాయంగా మట్టి విగ్రహాలను ప్రోత్సాహించడం తో పాటు సామూహిక వినాయ క మండపాల ఏర్పాటును గత సంవత్సరం లాగే ఈ సంవత్స రం కూడా స్వయంగా సందర్శించి నిర్వాహకులకు పాలక మండలి తరపున రూ. 5000/- (ఐదు వేల రూపా యలు) నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని మేయర్ తెలిపారు.ఈ సంవత్సరం పీర్జాదిగూడ చెరువులో గణపతి విగ్రహాల నిమర్జనం కొరకు ప్రత్యేక ఏర్పా టు చేయడం జరుగుతుంది. కావున నగర ప్రజలు ప్లాస్టిక్ రహిత పీర్జాదిగూడ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరని ప్రజలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు.




## సీతాఫల్ మండిలో జాబ్ మేళా

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలని సద్వినియోగం చేసుకోవాలని హునార్ ఎన్జీవో కమ్యూనిటీ మేనేజర్ వి రవికుమార్ అన్నారు. శనివారం శ్రీ సాయి విద్యా వికాస్ డిగ్రీ కాలేజ్, ఎన్జీవో ఆధ్వర్యంలో 25 ప్రైవేటు కంపెనీల సహకారంతో సుమారు 1200 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని రవికుమార్ తెలిపారు. ఇందుకు ఎటువంటి రుసుము చెల్లించే అవసరం లేదని, శనివారం ఉదయం 10 నుండి 4 గంటల వరకు సీతాఫల్ మండి చౌరస్తా లోని శ్రీ సాయి విద్యా డిగ్రీ కాలేజ్ లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు వారి బయోడేటా ఫామ్ తో హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ బ్రోచర్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ నిస్సాన్, జువెరియ, థామస్ పాల్గొన్నారు.




## UNI PLANET ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీని ప్రారంభించిన బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే న్యూస్) రామంతాపూర్ ఇంద్ర ఇంపరియా బిల్డింగ్ లో ప్రొప్రియేటర్ పెట్లోళ్ల లష్మీకాంత్ రెడ్డి మరియు భారత్ రెడ్డి ఏర్పాటుచేసిన యూని ప్లానెట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించిన బి ర్ స్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో ప్రాసెసింగ్ చేయాలని, అదేవిధంగా నిరుపేద విద్యార్థులు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కి వెళ్లే వారికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సిద్ధి మహేందర్ గుప్తా ,సూరం శంకర్, బోసాని పవన్ కుమార్, విద్యార్థి నాయకుడు ప్రశాంత్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## భువన విజయం పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ ఆర్థిక చేయూత




కూకట్ పల్లి, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం కేపీహెచ్ బీ కాలనీ లోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్ శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని కోరిన మేరకు శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం స్పందించిన శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతులమీదుగా పాఠశాలలో అందజేశారు.



## జల్లి సిద్దయ్యకె జనగామ జిల్లా న్యాయవాదుల మద్దతు

జనగామ : సెప్టెంబర్ 08(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రము లో జరగబోయే ఎన్నికలలో జనగామ నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ జనగామ స్థానికులు అయిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జల్లి సిద్దయ్యకు బిఆరెస్ అభ్యర్థిత్వానికి జనగామ జిల్లా న్యాయవాదులు మద్దతు ప్రకటించారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని శుక్రవారం ఓ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులు మద్దతు తెలుపుతూ ప్రసంగించారు.అనంతరం జల్లి సిద్దయ్య మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం తరిగొప్పుల చెందిన వారినని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కి వెన్నంటి ఉన్నానని, తన ఎమ్మెల్యే అభ్యర్థిద్వాంపై పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో జనరల్ సెక్రెటరీగా చేశానని అదేవిధంగా సీఎం కేసీఆర్ టీఆరెస్ పార్టీలో బీసీ కమిటీ12మంది తో వేయగా ఆ కమిటీకి చైర్మన్ గా చేశారని గుర్తు చేశారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు మద్దూరు జెడ్పిటిసిగా నిలబడి గెలిచానన్నారు.అదే మాదిరిగా గతంలో పాలకుర్తి నియోజకవర్గ తెరాస అభ్యర్థిగా పార్టీ టిక్కెట్ కేటాయించారు అని కాకపోతే స్థానికత వ్యవహారం వలన నిలబడలేదన్నారు.సీఎం కేసీఆర్ జనగామ టిక్కెట్ విషయంలో తనకు కేటాయింపు కొరకు పరిశీలించాలని,అదేవిధంగా జనగామ జిల్లా న్యాయవాదులు తనకు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ అశోక్ మరియు జనగామ జిల్లా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.ద

## నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ కాంప్లెక్స్ నేడు లోక్ అదాలత్

హైదరాబాద్ : సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, ఛైర్మన్ ఎస్..ప్రేమావతి ద్వారా లోక్ అదాలత్ ను ప్రారంభించనున్నారు. కార్యనిర్వాహక ఛైర్మన్, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కార్యనిర్వాహక ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని నేడు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న, వ్యాజ్యానికి ముందు ఉన్న అన్ని విషయాలను దీనికి సంబంధించి జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సెషన్ ఉదయం 09:30 గంటలకే మీటింగ్ హాల్, 2వ అంతస్తు, క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్, నాంపల్లిలో షెడ్యూల్ చేయబడిందని తెలిపారు.. ఎస్. ప్రేమవతి, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, చైర్మన్, మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ, మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మరియు నాంపల్లి యూనిట్ జ్యుడీషియల్ ఆఫీసర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



## సికింద్రాబాద్ అసెంబ్లీ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శారద మల్లేష్ దరఖాస్తు

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 08, (వాయిస్ టుడే ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కు మహంకాళి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి శారద మల్లేష్ శుక్రవారం రోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా శారద మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ,సికింద్రాబాద్ బిడ్డను, స్థానికరాలైన, సామాన్యురాలినైన నాకు అవకాశం ఇవ్వాలని, నేను ప్రజలకు చేసిన సేవలను, కరోనా సమయంలో ప్రజలకు చేసిన సేవలు, వివిధ అభివృద్ధి పనులు, గతంలో దత్తాత్రేయ ద్వారా, ఇప్పుడు కిషన్ రెడ్డి ద్వారా సికింద్రాబాద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు గుర్తింపుగా అతి సామాన్యురాలు అయినా నాకు అవకాశం ఇవ్వాల్సిందిగా పార్టీ పెద్దలకు వివరిస్తూ దరఖాస్తును సమర్పిచడం జరిగిందని, సికింద్రాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన పద్మారావు ని, సామాన్యురాలు అయిన నేను మాత్రమే ఓడగోట్ట గలను అనే ఆత్మ విశ్వాసంతో ఉన్నానని, భారతీయ జనతా పార్టీ నాకు అవకాశం కల్పిస్తుందని పూర్తి నమ్మకంతో ఉన్నాననీ తెలిపారు.

## సమాజ సేవకుడు కేడల ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



వరంగల్ (వాయిస్ టుడే): అంతర్జాతీయ సంస్కృతి దినోత్సవం సందర్భంగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ను ఈ సంవత్సరమునకు గానూ వరంగల్ జిల్లా రంగశాయి పేట కు చెందిన సామాజిక వేత్త కేడల ప్రసాద్ కు ప్రకటించారు. ఈ గౌరవ డాక్టరేట్ పట్టాను తమిళనాడు లోని హెూసుర్ పట్టణం క్లేరెస్టా హెూటల్ లో ఇచ్ఛా ఫౌండేషన్ అవార్డు సెర్మోనీ లో గత నెల ఆగస్ట్ నెల 27 న అంతర్జాతీయ సంస్కృతి దినోత్సవం సందర్భంగా కేడల ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ డాక్టరేట్ పొందడం నాకు గర్వ కారణం గా ఉంది అని.. ఈ గౌరవ పురస్కారాన్ని అందుకున్నందుకు నాకు మరింత బాధ్యత పెరిగింది అనీ నీతి నిజాయితీ కి మారు పేరుగా ఉంటూ సుమారు 20 సంవత్సరాలుగా సమాజానికి చేస్తున్న కృషి కి గుర్తింపు దక్కినట్టయిందనీ... సమాజానికి స్వచ్ఛందంగ సేవలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ ఎదో ఒక సమయంలో నాలాంటి గుర్తింపు తప్పక దక్కుతుంది అనీ అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసాద్ ను అభినందించారు.

## రోగులకు పండ్లు పంపిణీ



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని వరల్డ్ పిజియోథెరపీ డే సందర్భంగా శ్రీలక్ష్మి పిజీయో థెరపీ ఆసుపత్రి అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆరోగ్యాన్నిచ్చే సంత్ర ,అరటి పండ్లు పంపిణీ చేశారు. ఇట్టి సందర్భంగా డాక్టర్ బేక్కం తిరుపతి మాట్లాడుతు ప్రస్తుత మానవ ఆరోగ్య స్థితిలో పిజియో థెరపీ వైద్యం అత్య అవసరంగా మారిందని ఆలాంటి ప్రాణాలను రక్షించే ప్రప్రంచ పీజియో థెరపీ డే సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ మానవత్వం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణు,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, విజయ్, రమేష్, రాజేశం, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 2023 - 24 జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పెద్ద ఎత్తున తన అనుచరగణంతో కదిలి కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హైదరాబాద్ మెట్రోలో శుక్రవారం నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేరుకుని తన యొక్క అభ్యర్థిత్వానికి సంబంధించిన పత్రాలను రాష్ట్ర నాయకులకు అందజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ పెద్దలు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి కూకట్ పల్లి నియోజకవర్గాన్ని రాష్ట్ర బీజేపీ నాయకులకు బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తన విజయంలో తన తండ్రి కీ.శే. వడ్డేపల్లి నర్సింగ్ రావు ఆశీస్సులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ గా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించే భాగ్యం తనకు కలిగిందని, అదేవిధంగా వారంతా తనకు మద్దతునిస్తారని, అదేవిధంగా భారతీయ జనతా పార్టీలో తను చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజల్లో మంచి అభిప్రాయం ఉందని, వారందరూ కచ్చితంగా తన వెంట నడుస్తూ తనను గెలిపిస్తారని, వి.ఎన్.ఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలను ప్రజలు గుర్తించి తనను ఖచ్చితంగా గెలిపించుకుంటారని పార్టీ పెద్దలకు తెలియజేశారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నంలో తనవంతు పాత్ర కూడా పోషిస్తానని, భారతదేశ అభివృద్ధిలో తాను సైతం మోడీ వెంట ఉంటానని, ఈసారి కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు ఇవ్వాలని కోరారు. దేశంలో మరోసారి మోదీ సర్కార్..! తెలంగాణలో ఈసారి బీజేపి సర్కార్..!! కూకట్ పల్లిలో ఈసారి బీజేపి గెలుస్తుందని!! ఘంటాపథంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈసారి వారికి ఖచ్చితంగా అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ ఎవరికి అవకాశం కల్పించినా కలిసికట్టుగా పని చేసి కూకట్ పల్లి గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తన జీవితకాలం బీజేపీ పార్టీకి సేవలు అందిస్తానన్నారు. కూకట్ పల్లి లోని పార్టీ కార్యాలయం నుండి రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు నినాదాలతో పార్టీ కార్యకర్తలంతా హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి పైపులైన్లు లీకేజీలను తక్షణమే అరికట్టాలి: కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8. (వాయిస్ టు డే ) మంచినీటి పైపులైన్లు లీకేజిలు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల యంపిఓడిఓలను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో పారిశుద్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి తడి, పొడి చెత్త సేకరణ, పంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం, ఉపాధిహామి పథకం పనులు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లీకేజీలు వల్ల మురుగునీరు చేరి మంచినీరు కలుషితమవుతాయని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరమ్మత్తులు చేపట్టాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను 10 రోజులకొకసారి తప్పని సరిగా పరిశుభ్రం చేయాలని చెప్పారు. జిల్లాలో 286 పంచాయతీలకు భవనాలు మంజూరు చేశామని, వాటిలో 31 చోట్ల పనులు ప్రారంభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు, యంపిడిఓలు ఇచ్చిన నివేదికల్లో వ్యత్యాసం ఉన్నదని, తప్పుడు నివేదికలు అందచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభం కావాలని, ఇంకా ప్రారంభం కాలేదనే కారణాలు చెప్పొద్దని చెప్పారు. ఈ దఫా నిర్వహించే సమావేశంలో భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉందని, ప్రారంభం కాలేదని చెప్పొద్దని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. డ్రెయిన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని చెప్పారు. మురుగునీటి నిల్వలు వల్ల దోమలు వ్యాప్తి జరిగి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మంగళ, శుక్రవారాల్లో ప్రతి ఇంటిలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పీ సీఈఓ విద్యాలత, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, మిషన్ బగీరథ ఇంట్రా ఈఈ నళిని, పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాసరావు, మంగ్యా,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్ స్పెక్టర్ల, ఐదుగురు ఎస్సైల బదిలీలు..

వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో పని చేస్తున్న ముగ్గురు ఇన్స్పెక్టర్ లు, ఐదుగురు ఎస్సైలకు బదిలీలు జరిగాయి. ఈ మేరకు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్పెక్టర్ ల బదిలీ.. కె. సూర్య ప్రసాద్ సిసిస్ నుండి మహిళా పోలీస్ స్టేషన్-1, యండి.ఉస్మాన్ షరీఫ్ వి. ఆర్ నుండి స్పెషల్ బ్రాంచ్, ఓ. రమేష్ వి.ఆర్ నుండి స్పెషల్ బ్రాంచ్ బదిలి చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు... అదే విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు సబ్ - ఇన్స్ స్పెక్టర్ల ను బదిలీ చేశారు. ఎన్. క్రిష్ణ వేణి మామూనూర్ నుండి కాజీపేట్, యం. రమేష్ పరకాల నుండి కాజీపేట్, జి. వెంకన్న ఇంతేజార్ గంజ్ నుండి మిల్స్ కాలనీ, బి.హరికృష్ణ స్టేషన్ ఘన్ పూర్ నుండి మిల్స్ కాలనీ, యం.డి. తాజ్ మహమ్మద్, కాజీపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ.. సిపి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు..

## మంత్రి కేటీఆర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్...



వరంగల్ జిల్లా బ్యూరో: తనపై నమ్మకంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి ప్రకటించడం పట్ల కృతజ్ఞతతో మరియు దుబాయ్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి మరియు పురపాలన శాఖ మంత్రి కేటిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటిఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి ప్రకటించడం పట్ల మరియు దుబాయ్ పర్యటనకు వెళ్లి తెలంగాణ కు భారీ పెట్టుబడులు తీసుకోని రావడానికి కృషి చేసి విజయవంతంగా పర్యటన ముగించుకుని హైదరాబాద్ విచ్చేసిన మంత్రి కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్... ప్రజా ఆశీర్వాదం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తు ప్రజాసేవలో ముందుంటానని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

## 60 లక్షల ఆర్వో ప్లాంట్ భూమి పూజ. ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో సింగరేణి సి అండ్ ఎండి శ్రీధర్ సహకారంతో రామగుండం నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి శుక్రవారం స్థానిక ఆర్జీ-1 పరిధిలో సుమారు రూ.60 లక్షల విలువ గల అభివృద్ధి పనులకు.భూమి పూజ చేసాము ఎమ్మెల్యే చందర్ అన్నారు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో రూ.10 లక్షల విలువ గల ఆర్వో ప్లాంట్, 7వ డివిజన్లో రూ.10 లక్షల విలువ గల ఆర్వో ప్లాంట్, 29వ డివిజన్లో రూ.15 లక్షల విలువ గల సిసి రోడ్డు పనులు, గంగానగర్ లో రూ.25 లక్షలతో ఇంటేక్ వెల్ ఫిల్టర్ బెడ్ రెన్యువేషన్ పనులను ఎమ్మెల్యే చందర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రామగుండం సింగరేణి కార్మిక వాడలను అభివృద్ధి చేయాలని కోరగా, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులతో మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజల అవసరాలను తీరుస్తూ.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతోందని అన్నారు. ఫిల్టర్ బెడ్ లో రూ.20 కోట్లతో ర్యాపిడ్ గ్రావిటీ సిస్టం ద్వారా సింగరేణి కార్మిక వాడల్లో స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధమైందని అన్నారు.ఈ కార్యక్రమాలలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించండి





### తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ

హైదరాబాద్, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రములో జరగబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభను సంప్రదించిన మేరకు వివిధ నియోజకవర్గాలకు సంబంధించిన 36 మంది జాబితాన సిద్ధం చేసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి జగదేకర్, ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ లను వేరు వేరు గా కలిసి ఆశావహుల జాబితాలు అందించడం జరిగింది, రాష్ట్రంలో మున్నూరుకాపులు అత్యధికులు ఉన్నారు కాపులకు అత్యధిక స్థానాలు కేటాయించాలని మరియు రాష్ట్రము లోని బీసీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా వారికి విన్నవించడం జరిగింది, కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మణికొండ రమేష్, కొండూరు వినోద్ కుమార్, ఆది నాగేష్, మించు ఆనంద్, ఏనుగుల మానిక్ ప్రభు, మడిగెల వెంకటేశ్వరరావు, కొరివి వేణుగోపాల్, రామ్మోహన్ చలిమల రమేష్,గంట శ్రీనివాస్ వేల్పుల శ్రీనివాస్, గూడెపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## గ్రామీణ సేవా పురస్కార గ్రహీత దయానంద్ గాంధీకి ఘనంగా సన్మానం

గోదావరిఖని, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) పురస్కారాలు, అభినందనలు, ఒక మెప్పుకోలు, గుర్తింపు.. వ్యక్తులకు ప్రేరణ కలిగిస్తాయని, మరింత సామాజిక సేవకు ప్రోత్సహిస్తాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీకి, వారి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ప్రకటించిన గ్రామీణ సేవా పురస్కారాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అకాడమీ అధ్యక్షులు గుండ్ర కృపాదానం అందజేసి ఘనంగా సత్కరించారు. నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ భూమిపై పుట్టిన ప్రతి వ్యక్తి సమాజంపై తన ముద్రను వేయాలన్నారు. వినూత్నమైన, విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం గాంధీకే సొంతమన్నారు. సమాజంలో పలువురిని ఒకే తాటిపైకి తీసుకువచ్చి సమాజ సేవలో నిమగ్నం చేయడం ఆయనకే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో గాంధీ మరిన్ని అవార్డులు-రివార్డులు స్వీకరించాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే చందర్ కోరారు. సంస్థ నిర్వాహకులు పిఎస్ అమరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి దామెర శంకర్ తో పాటు డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు జనగామ కవితా సరోజిని, కల్వచర్ల కృష్ణవేణి, కో-ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, నియర్ అండ్ డియర్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ, పలు స్వచ్ఛంద సంఘాలు, యూ ట్యూబర్స్ అసోసియేషన్, కార్మిక నాయకులు, పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ..!

గోదావరిఖని, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) భావి భారత ప్రధాని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహూల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తి తో, దేశవ్యాప్తంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, తెలంగాణాలో టీపీసీసీ ఆదేశాలతో నిర్వహిస్తున్న "హాథ్ సే హాథ్ జోడో యాత్రలో" భాగంగా ఈరోజు సాయంత్రం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - ఇంటింటా రాజ్ ఠాకూర్, పాదయాత్రగా ప్రతీ గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు పేద ప్రజలకు ఇల్లు నిర్మించుటకు 5 లక్షలు, రేషన్ షాపులో 9 రకాల నిత్యవసర వస్తువులు, వృద్ధులు వితంతువులు వికలాంగులకు 4000/- ఆరోగ్యశ్రీ 5 ఐదు లక్షల వరకు వర్తింపు,ప్రజలకు వివరించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వేజ్ బోర్డు ఏరియర్స్ ఒకేసారి చెల్లించాలని డిమాండ్

గోదావరిఖని, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) సింగరేణి కార్మికులకు పదకొండవ వేజ్ బోర్డు ఏరియర్స్ ఒకేసారి సెప్టెంబర్ లో చెల్లించాలని, లాభాల్లో 35 శాతం వాటా చెల్లించాలని, అధికారులకు అలవెన్స్ లపై ఆదాయపు పన్ను చెల్లించిన విధంగా కార్మికులకు కూడా యాజమాన్యమే చెల్లించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఒక రోజు నిరాహార దీక్షను ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సీనియర్ నాయకులు వేల్పుల నారాయణ లు దీక్షల్లో కూర్చున్నవారికి దండలు వేసి ప్రారంభించారు.

## జై గణేష భక్తసమితి రాయికల్ మండల అధ్యక్షులుగా అనుపురం లింబాద్రిగౌడ్



రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు అనుపురం లింబాద్రిగౌడ్ ను రాయికల్ మండల అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి బలుసు రంజిత్ కుమార్ నియమించినట్లు జై గణేష భక్త సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధరి సురేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు సామల్ల సతీష్ లు తెలిపారు. శుక్రవారం ఆయన కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింబాద్రి గౌడ్ మాట్లాడుతూ నాకు నూతన అధ్యక్షులుగా బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జగిత్యాల జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు."మట్టి వినాయకుడుని పూజించండి- పర్యావరణాన్ని కాపాడండి"అనే నినాదంతో పవిత్ర కార్యాన్ని నెరవేర్చుటకు కృషి చేస్తానని,మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా యువత గ్రామస్తులను చైతన్యం చేసి పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తానని తెలిపారు.

# అపర భగీరథుడు.. ముఖ్యమంత్రి కేసీఆర్

### గంగ పుత్రులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

### ఊహకు అందని విధంగా రాయికల్ పట్టణం అభివృద్ధి...

### రాష్ట్రంలో కుల వృత్తిల అభివృద్ధికి కృషి....ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ పట్టణ,చర్ల కొండా పూర్ పెద్ద చెరువులో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 100% రాయితీ తో 1 లక్ష 70వేల ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెరువులో చేప పిల్లలను విడుదల చేసి, పూల తో చెరువు కు పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

ఎమ్మెల్యే మాట్లాడుతూ అపర భగీరథుడు.ముఖ్యమంత్రి కేసిఆర్... చెక్ డ్యాం లు,కాళేశ్వరం,మిషన్ కాకతీయ ద్వారా ప్రతి చుక్కను ఒడిసి పట్టి తెలంగాణ ను పచ్చగా మార్చారు.

జగిత్యాల నియోజకవర్గములో 63 కోట్ల తో 180 చెరువులు పూడిక తీయటం జరిగింది. గతంలో ఒక్క నాయకుడు చెరువులను పట్టించు కోలేదు అని అన్నారు. నియోజకవర్గం లో 140 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేయటం జరిగింది. నియోజకవర్గం లో ఆడబిడ్డల కోసం చెరువుల వద్ద బతుకమ్మ మెట్ల నిర్మాణం,తద్వారా అందరికీ ఉపయోగంగా మారాయి. గంగ పుత్రులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. చెక్ డ్యాం నిర్మాణం వల్ల నీళ్ళు నిలిచి,భూగర్భ జలాలు పెరిగి గంగ పుత్రులకు వరంగా మారాయి. రాయికల్ మండలంలో 30 కోట్ల తో చెక్ డ్యాం ల నిర్మాణం. అన్ని మండలాల్లో చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టడం కోసం ముఖ్యమంత్రి గారి కృషికుల వృత్తులు అభివృద్ది కి ముఖ్యమంత్రి గారి కృషి.

**ఊహకు అందని విధంగా రాయికల్ అభివృద్ధి...**

D52 కెనాల్ కి తూం పెట్టడం ద్వారా తొంబరావు పేట నుండి బోర్న పల్లి వరకు జలకలను సంతరించుకుంది.. గంగపుత్రులకు ఉచిత చేప పిల్లలు లైఫ్ జాకెట్లు తేప్పలు వలలు ఇవ్వడం జరిగిందని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ మత్స్య కారులకు ఎంత బడ్జెట్ కేటాయించారు చెప్పాలి అని ప్రశ్నించారు. మత్స్య శాఖ పై ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు అని జగిత్యాల నియోజకవర్గం లో 13 కోట్ల 65 లక్షల తో గంగ పుత్రులు కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. గతంలో ఎంత బడ్జెట్ కేటాయించారు అనేది గంగపుత్రులు ఆలోచన చేయాలి. రాయికల్ పెద్ద చెరువు కట్ట అభివృద్ధి చేసి,మిని టాంక్ బండ్,పార్క్ ఏర్పాటు కు 1 కోటి 50 లక్షలు ఖర్చు చేస్తున్నాం..

**34 లక్షలతో చెరువు పై మత్తడి నిర్మాణం...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కి ముందు ఎన్ని బీసీ గురుకులాలు ఉండే ఇప్పుడు ఎన్ని ఉన్నాయి ప్రజలు గుర్తు చేసుకోవాలి. ఒక్కో గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థి పై ఏడాదికి 1 లక్ష 25 వేల ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు,ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,జడ్పీటిసి అశ్విని జాదవ్, వైస్ ఛైర్మన్ గండ్ర రమాదేవి,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాణి సాయి కుమార్,పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, సర్పంచ్ రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ జ్యోతి సాయి రెడ్డి,గ్రామ శాక దేవుని రవి, జిల్లా మత్స్య శాక అధికారి దామోదర్,కమిషనర్ సంతోష్, గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,గంగ పుత్రులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎడవల్లి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్

కొత్తగూడెం/సెప్టెంబర్ 8(వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి 16,19,20 వ వార్డుల్లో ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి పిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం అని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఏటువంటి అభివృద్ధి కార్యక్రమలు చేస్తుందో వివరించుకుంటూ కరపత్రాలు పంచుకుంటూ వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రజలు వారి బాధలు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ కేవలం మాటలకు మాత్రమే పరిమితం తప్ప చేతలు లేవు అని, ప్రజల గోడు పట్టించుకోని ప్రభుత్వం వద్దు అని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని తెలుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి 5లక్షలు, రైతులకు 2లక్షలు రుణమాఫీ, 500 వందలకే గ్యాస్ సిలిండర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాలు విడుదల చేస్తుందని, వెనకబడిన కులాల వారందరికీ ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ పథకం క్రింద 5లక్షల వరకు ఉచిత వైద్యం,నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగబృతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం అని, బి.ఆర్.ఎస్ కు ఓటమి తప్పదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి,మైనార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు జెరినా,కాంగ్రెస్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, చంద్రగిరి సత్యనారాయణ, సాంబయ్య, సుబ్బారెడ్డి, నాగేశ్వరావు, ఫైజుద్దిన్, భాను, సాగర్,సాయి, సందీప్, సంతోష్, రిషి, వినోద్, పల్లపు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ప్రభుత్వమిచ్చిన పట్టాలు బేకాతర!

### తమకు ఇచ్చిన పట్టాలకు న్యాయం చేయాలి ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదు



కామారెడ్డి (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన దళితులు కలెక్టరేట్ ప్రాంగణంలో విలేకరులతో గ్రామస్తులు మాట్లాడుతూ శుక్రవారం తమపై అసత్య ఆరోపణలు చేస్తూ దాడులకు తెగబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సుమారు 70 మంది దళితులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2000 సంవత్సరంలో నాటి ప్రభుత్వం 156, 181 సర్వే నంబర్లలో 60 మంది బిసిలకు, 60 మంది దళితులకు ప్లాట్లు కేటాయించిందని తెలిపారు. ఇటీవల బిసిలు అందులో హద్దులు వేసుకోవడంతో తాము కూడా తమకు కేటాయించిన స్థలంలో హద్దులు పాతుకున్నామన్నారు. కొందరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తమను వెనక భాగంలో ఉండాలని, ముందుకు రావద్దని ఒత్తిడి చేసారని, అందుకు తాము వినకపోవడంతో భూమి కబ్జా చేస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సంతకాలు లేకుండా వారి స్టాంపులు వేసి పంచాయతీ లెటర్ హెడ్ పై కలెక్టర్ కు తమపై ఫిర్యాదు చేశారన్నారు. గ్రామానికి చెందిన కొంతమంది టిఆర్ఎస్ నాయకులు, గ్రామానికి సంబంధించిన ప్రతి విషయంలో తలదురుస్తున్నారని అన్నారు. ఇటీవల ప్రభుత్వం దళితబంధు, బిసి బందు పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తే స్థానిక ఎమ్మెల్యే జాజల సురేందర్ ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వవద్దని చెప్పారని, కానీ కొందరు లంచం కోసం ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకొని భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు ఏకకంఠంతో కోరుతున్నారని అన్నారు.

## 13న మక్తల్ కు మంత్రి హరీష్ రావు రాక



మక్తల్ సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) ఈనెల 13న మక్తల్ పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కర్నే, రోడ్డు ప్రకృతి వనం సమీపంలో 150 పడకల ఆసుపత్రికి, రాయచూర్ రోడ్డు సబ్ స్టేషన్ సమీపంలో ఫైర్ స్టేషన్ కోసం శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీ కోయహర్ష, తదితరులు పాల్గొన్నారు.



## మక్తల్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, సెప్టెంబరు 08 (వాయిస్ టుడే) ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ చక్రధర్ గౌడ్. డాక్టర్ పార్వతి. డాక్టర్ శ్రీకాంత్. డాక్టర్ నవీన్ రెడ్డి. డాక్టర్ రాజన్న. డాక్టర్ శిల్ప. డాక్టర్ వినీత. జూనియర్ అసిస్టెంట్ యాదగిరి. మునవర్ అలీ. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ శుక్రవారం, పరిశుభ్రతతో ఆరోగ్యం

### ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న పరిశుభ్రత పనులను ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ పరిశీలించారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో డెంగీ జ్వరాల ప్రభలకుండ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నీరు నిలువ ఖాళీ ప్రదేశంల నుండి నీరును తొలగిస్తున్నట్లు, ఇండ్లలో ఇంటి పరిసరాలలో నిలువ ఉన్న నీటిని ప్రత్యేక డ్రై డే కార్యక్రమాల తొలగిస్తున్నట్లు తెలిపారు. ఖాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కల తొలగించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లుతూ ఆంటీ లార్వా స్ప్రే చేస్తున్నామని,డెంగీ కేసుల నమోదు అయిన గ్రామాల్లో ఇంటి ఇంటి ఆరోగ్య సర్వే నిర్వహణ ప్రత్యేక మెడికల్ క్యాంప్ లు నిర్వహిస్తామని తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల విషయంలో కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి



కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) మండలంలోని రామేశ్వర్ పల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అనంత గౌడ్ సూచించారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి షబ్బీర్ అలీ 2005వ సంవత్సరంలో చెరువు ప్రాంతంలో మూడు ఎకరాలు కేటాయించారని, అనంతరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మద్ది శ్యామల చంద్రకాంత్ రెడ్డి 2016లో డబుల్ బెడ్ రూమ్ లకు భూమి పూజ నిర్వహించారని, ఇప్పుడు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు డబుల్ బెడ్ రూమ్లను సందర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నీరు చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వ విప్ సహకారంతో త్వరలోనే పని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పాపానికి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం తగలదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి, సొసైటీ చైర్మన్ భూమ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బాపురెడ్డి, పాలకేంద్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు పైతరి స్వామి, జిల్లాల రవీందర్ రెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు



## ఏబీవీపీ గుండాలను అరెస్ట్ చెయ్యాలి

ముస్తాబాద్ సెప్టెంబర్. 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకుల పైన దాడి చేయడం సరైనది కాదు అని మండల కేంద్రంలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూవిద్యార్థుల సమస్యల పై పోరాడడంలో మాతో పోటీ పడండి. సంగారెడ్డి జిల్లాలో నేటి నుండి 10 వరకు జరగనున్న SFI తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం కాకుండా చేయడము కోసం బరితెగించిన ఏబీవీపీ గుండాలు. ఎస్ఎఫ్ఐ నాయకులపైన దాడి చేసి చంపే ప్రయత్నం చేసిన గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నం. ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్,జిల్లా నాయకత్వం తలలపైన దాడిచేసిన ఏబీవీపీ నాయకులు.సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ము లేక ఎస్ఎఫ్ఐ నాయకులపైన దాడులు. చేయడం సరైనది కాదు ఇప్పటికైనా దాడులు మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కొప్పు ఆదిత్య, బొప్ప సాయి చరణ్, భాను ,వంశీ, రాజేందర్ తదిరులు పాల్గొన్నారు.



## శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి: ఎస్సై సాయికుమార్

కామారెడ్డి/ భిక్కనూర్, సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) మండలంలో శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడకుండా గణపతి పండుగ ఉత్సవాలు నిర్వహించుకోవాలని భిక్నూర్ ఎస్సై సాయి కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో శాంతి కమిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మండల ప్రజలు స్నేహభావంతో పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణు, ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## శుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవు

### ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత



కామారెడ్డి/ భిక్కనూర్, సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) శుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత హెచ్చరించారు. శుక్రవారం భిక్నూర్ పట్టణంలోని శీతల పానీయాల తయారీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల పానీయాల తయారీ కేంద్రంలో అపరిశుభ్రత, గడువు తేదీ లేని ఐస్ క్రీమ్, నాణ్యతలేని శీతల పానీయాల తయారీ పదార్థాలను పరిశీలించి కేసు నమోదు చేసి జరిమానా విధించారు. ఫుడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, తయారీ కేంద్రంలో శుభ్రత పాటించాలని, నాణ్యమైన శీతల పానీయాల తయారీ పదార్థాలను వాడాలని నిర్వాహకులకు హెచ్చరించారు, మరోసారి పునరావృతం జరిగితే తయారీ కేంద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పాల కేంద్రంలోని పాల ప్యాకెట్లను పరిశీలించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు. కల్తీ పాలు అని నిర్ధారణ అయితే కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## హెూంగార్డు రవీందర్ ది కచ్చితంగా ప్రభుత్వం హత్యే



మక్తల్ సెప్టెంబరు 08 (వాయిస్ టుడే) మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కావలి రవి అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి రవి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు విద్యార్థులను నిరుద్యోగులను రైతులను రెచ్చగొట్టి చంపారు వచ్చాక కష్టపెట్టి చంపుతున్నరు. రైతులకి గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య. ఉద్యోగులకి జీతాలు ఇవ్వక ఉద్యోగులు ఆత్మహత్యలు. మీ పాలనలో ఎవరు బాగుపడ్డరు కేసీఆర్నీ కుటుంబం తప్పా హెూంగార్డు రవీందర్ గారి కుటుంబంని ప్రభుత్వం అన్ని విదలుగా ఆదుకోవాలి అని కావలి రవి ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ లక్ష్మన్న పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ఎస్టి సెల్ మండల శాఖ అధ్యక్షులుగా బదావత్ గోవర్ధన్

ముస్తాబాద్ సెప్టెంబర్ .08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామం మురాపూర్ ఎన్నుకుని నియామక పత్రాన్ని అందించారు ఇట్టి నియమకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ .జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ. ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# రైతాంగాన్ని మోసం చేయడంలో పోటీ పడుతున్న మోడీ, కేసీఆర్

**భీమా పేరుతో కార్పోరేట్లకు రూ.57 వేల కోట్లు దోచిపెట్టిన కేంద్రం**

**వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని రక్షించేందుకు ఢిల్లీ తరహా ఉద్యమం నిర్మిద్దాం**

**ఎస్ కేఎం సదస్సులో రైతు సంఘాల రాష్ట్ర నేతలు**



కొత్తగూడెం/సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) : దేశ రైతాంగాన్ని మోసం చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడంలో సిఎం కేసీఆర్ పోటీ పడుతున్నారని, ఇలాంటి రైతు వ్యతిరేకులను గద్దె దించితేనే రైతాంగానికి న్యాయం జరుగుతుందని, వ్యవసాయరంగం పరిరక్షించబడుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు శుక్రవారం శేషగిరిభవన్లో జిల్లా స్థాయి రైతు సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిధులుగా హాజరైన నేతలు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయరంగం బతకాలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించేందుకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో ఆదానీ, అంబానీ లాంటి కుబేరులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలకు పూనుకుందన్నారు. సబ్సీడీల లో భారీగా కోతలు విదిస్తూ భవిష్యత్తులో పూర్తిగా ఈ సబ్సీడీలను ఎత్తివేసి రైతులను నట్టేట ముంచి కార్పోరేట్ శక్తుల ఊతం ఇస్తున్నారన్నారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతుండగా అదే బాటలో మోడీ సైతం ఎకరాకు ఆరువేల రూపాయలంటూ రైతులను మభ్యపెట్టి మరోసారి గద్దెనెక్కే కుట్రలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతుబంధు పథకాలు కేవలం భూస్వాముల ఖజానాను నింపేందుకే ఉపయోగపడుతున్నాయని, సన్న, చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు ఈ పథకాలు మేలు చేయడం లేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సఫర్ భీమా యోజన పథకం భీమా సంస్థలకు దోచిపెట్టేందుకేనని, భీమా పేరుతో 57వేల కోట్లు ఈ భీమా సంస్థలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆదుకునేందుకు ఎటువంటి భీమా సౌకర్యం లేదని, రైతు రుణాల మాఫీకి సంబందించి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, ఏఐపికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకన్న, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన 385 రోజులపాటు సాగిన ఉద్యమం చారిత్రాత్మకమని, ఈ ఉద్యమంతో నూతన సాగుచట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన మోడీ దొడ్డిదారిన అమలు చేసే కుట్రలకు తెరలేపారని, మోడీ మోసపూరిత చర్యలను నిరసిస్తూ ఢీల్లీ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రైతును రాజును చేసేందుకు జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలుచేస్తామని ప్రగల్భాలు పలికిన మోడీ గద్దెనెక్కిందే తడవుగా సిపారసులను అమలు చేయకుండా రైతాంగంపై యుద్ధం ప్రకటించాడని అన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా రైతులు, జర్నలిస్టుల హత్యకు కారకులయ్యారని ఆయన్ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 3 దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23 నుంచి మూడు రోజులపాటు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు రైతాంగం సన్నద్ధం కావాలని, అందుకు విపక్ష రైతు సంఘాలు భాద్యత తీసుకొని రైతులను ఉద్యమాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రైతు సంఘాల జిల్లా నాయకులు చంద్ర నరేంద్రకుమార్, అన్నవరపు సత్యనారాయణ, కల్లూరి కిషోర్, కందగట్ల సురేందర్, బానోతు ఊక్లానాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె.సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, ఎల్.విశ్వనాథం, యలమంచి వంశీకృష్ణ, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, బుర్రా వెంకన్న, వి.కోటేశ్వర్రావు, బట్టు ప్రసాద్, రేసు ఎల్లయ్య, ఏజే రమేష్, వీసంశెట్టి పూర్ణచందర్రావు, ఉప్పరబోయిన రమ్మూర్తి, కె.రత్నకుమారి, పద్మజ, రేపాకుల శ్రీనివాస్, అమర్లపూడి రాము, కొక్కెరపాటి పుల్లయ్య, కున్సోతు ధర్మ, వూకంటి రవికుమార్, దొడ్డ లక్ష్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




## పేదింటి వధువుకు పుస్తే మట్టెలు అందజేత

కామారెడ్డి / బిబి పేట, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన జంగం భూమయ్య కూతురు లాస్య వివాహానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ను సంప్రదించగా వారు హైదారాబాద్ శ్రీ బాలాజీ ట్యాక్స్ సర్వీసెస్ 15 వ వార్షికోత్సవం సందర్భంగా వారి సహకారంతో పుస్తే మట్టెలను అయిత బాల్ చంద్రం దంపతుల వధువుకు అందజేయించారు. ఈ సందర్భంగా వధువు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా ఆడపడుచు వివాహానికి సహాయం చేయమని కోరగానే పుస్తే మట్టెలు అందింప జేసిన అయిత భాస్కర్, అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మల్లేష్, రాధ, సంతోష్, ప్రకాష్, కాశీలింగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనం కోసం స్థల పరిశీలన

రాయికల్ ( వాయిస్ టుడే) రాయికల్ మండలంలో నూతన గ్రామ పంచాయితీ శ్రీరామ్ నగర్ లో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం స్థలానికి తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖాయ్యుం పరిశీలించి అట్టి స్థలాన్ని పంచాయతీ కార్యదర్శి పరిధికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అర్ ఐ కాంతయ్య,గ్రామస్తులు ఉన్నారు.



## శాఖాంభరి అలంకరణలో శ్రీ విజయ దుర్గాదేవి



రఘునాథపల్లి, సెప్టెంబరు 8, (వాయిస్ టుడే): శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీవిజయ దుర్గాదేవి ఆలయంలో ధుర్గాదేవిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన కుంకుమ పూజ కార్యక్రమంలో భక్తులు ఈ భక్తిశ్రద్ధలతో పాల్గొని మొక్కులు తీర్చుకోవడంతో పాటు తీర్థప్రసాదాలను తీసుకున్నారు. శాఖాంభరి అలంకరణలో ఉన్న దర్గాదేవికి సర్పంచ్ పోకల శివకుమార్–లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు శ్రీ నివాస శర్మ, పురుషోత్తమ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు వెంకటయ్య, కోళ్ల రవి, యాదగిరి, రాఘవ రెడ్డి, శ్రీహరి,శాత్రాసి రాములు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది

మేడ్చల్ మల్కాజిగిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 8: సమాజంలో గురువుల పాత్ర కీలకమని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముందు ఉంటారని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ లోని జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తును నిర్దేశించడంలో ఉపాధ్యాయులు కృషి నెల కట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు, ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నా మట్టి నా దేశం

**అమరుల పుణ్యమూర్తులను గౌరవించడం**

**ఉప్పునూతల మురళి గౌడ్**

కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) కామారెడ్డి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్తంగా ఉన్న అమరవీరుల పుణ్య మాతృ మూర్తులను గౌరవించడం కోసమే నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ బిజెపి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ ఉప్పునూతల మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అమరవీరుల త్యాగాలను పదిల పరుచుకోవడం కోసం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏక భారత్ శ్రేష్ఠ భారత్ అనే విశ్వాసంతో అందరం కలిసి అందరికోసం పనిచేయాలని భావనతో భారత స్వతంత్ర అమృత్యోత్సవాల ముగింపు సందర్భంగా స్వరాజ్య సంగ్రామంలో తమ జీవితాలను త్యాగం చేసిన వారిని కన్న భూమికి గొప్ప గౌరవాన్ని అందించేందుకు మన ప్రియతమ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సంకల్పించిన ఈ కార్యక్రమం నేడు గొప్పగా కామారెడ్డి పట్టణంలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి మట్టిని స్వీకరించడం జరిగిందన్నారు. అనేకమంది తల్లులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను దీవించడం జరిగిందనీ తెలిపారు. తల్లులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారు కూడా కార్యకర్తలతో ఇంటింటికి రావడం జరిగిందనీ, ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా మరియు అసెంబ్లీ నియోజకవర్గాల వ్యాప్తంగా సెప్టెంబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. కావున పెద్ద మొత్తంలో గ్రామాలలో పార్టీలకతీతంగా దేశభక్తి భావంతో అందరూ పాల్గొనాలని ఈరోజు పిలుపునివ్వడం జరిగిందనీ ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నీలం చిన్న రాజులు రాష్ట్ర నాయకులు ఎంజీ వేణుగోపాల్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడెం శ్రీకాంత్ మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్ చింతల రమేష్ జిల్లా కార్యదర్శి దువ్వల రమేష్ జిల్లా నాయకులు పుల్లూరు సతీష్ పేర రమేష్ భరత్ పూసల రమేష్ జంగిటి నరేష్ ఏకే బాలాజీ చంద్రం యాదవ్ రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓలు, డిఎస్పీ లతో కలిసి వినాయక చవితి, మిలాద్-ఉన్ -నబి పండుగల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ఈ నెల 18 న ప్రారంభమై 28 న నిమజ్జనంతో ముగుస్తుందని, నిమజ్జనం రోజు మిలాద్ ఉన్ నబి పండుగ వచ్చిన నేపథ్యంలో హిందూ, ముస్లిం సోదరులు సోదర భావంతో మెలిగి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుగుకోవాలని కోరారు. గణేష్ మండపాల ఏర్పాటుకు జాబితా అందజేస్తూ ముందస్తుగా పొలిసు వారి అనుమతి తీసుకొని సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని గణేష్ ఉత్సవ కమిటీకి సూచించారు. శోభాయాత్ర జరిగే రహదారులు గుంతలు లేకుండా చూడాలని, ఆర్ అండ్ బి, మునిసిపల్ అధికారులకు సూచించారు. జిగ్నేకే రాత్ సందర్భంగా ముస్లిం సమాధుల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం కలగకుండా, తీగలు వేలాడకుండా చూడాలన్నారు. శోభాయాత్ర రూట్ మ్యాప్ ను రూపొందించాలని, ఎలాంటీ చిన్న సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, రహదారుల వెంట చెట్ల కొమ్మలను తొలగించాలని,రహదారులు బురద మయం లేకుండా చూడాలని అన్నారు. చెరువుల వద్ద ఎలాంటి తొక్కిస లాటలు, నీటి ప్రమాదాలు జరగకుండా బ్యారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రదేశాలలో వైద్ శిబిరం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. శోభాయాత్ర దారి వెంట పూలు, వాటర్ బాటిల్స్ తొలగించాలని, భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. నిమజ్జనానికి 24 గంటల ముందు మద్యం దుకాణాలు మూసి ఉంచాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు, నీరు కలుషితం కాకుండా మట్టి గణపతి ప్రమితాల్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి, మత సామరస్యానికి ప్రతీక కామారెడ్డి జిల్లా వాసులను కొనియాడారు. రెండు పండుగలు ఒకేసారి వచ్చిన నేపథ్యంలో హిందూ, ముస్లిం లు శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు. గణేష్ మండపాలు, మైకు, సౌండ్ సిస్టం ఏర్పాటుకు ముందస్తుగా అనుమతి పొందాలని, డి.జె. లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ప్రకాష్, శ్రీనివాసులు, జగన్నాథ్ రెడ్డి, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, భుజంగరావు, మూడు నియోజక వర్గాల నుండి ముస్లిం మాట పెద్ద, శాంతి కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షను పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) జిల్లాలో సెప్టెంబర్15వ తేదీన నిర్వహించబోయే టెట్ పరీక్షలను పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ సి. లోని తన ఛాంబర్ లో టెట్ పరీక్షల నిర్వహణ,ఏర్పాట్ల పై జిల్లా అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి పేపర్ కు 3378 మంది విద్యార్థులు,రెండోవ పేపర్ 2937 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలోనీ సిరిసిల్ల పట్టణంలో మొదటి పేపర్ వ్రాసేవారికి 15 సెంటర్లు, సెకండ్ పేపర్ వ్రాసేవారికి కొరకు 14 సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించే పరీక్షలో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రం లో ఉండాలని సూచించారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకు రావద్దని సూచించారు. హాల్ టికెట్ లలో ఏమైనా తప్పులుంటే జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో సరైన సరైన పత్రాల తో హాజరై సవరించుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షా కేంద్రములో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సెస్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా లోనే పేపర్లు తెరవాల్సి ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను సరిపడా నడపాలన్నారు. మున్సిపల్ అధికారులు పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాల సమకూర్చాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ అజీమ్ , సెస్ ఎండీ ఎస్ సూర్య చంద్ర రావు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్టీసీ, పోలీస్, సెస్, ట్రేజరీ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలసిన చల్మెడ

### నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయలపై సుదీర్ఘ చర్చ



వేములవాడ, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు మంత్రి కేటీఆర్ అమెరికా, దుబాయ్ పర్యటనలను పూర్తి చేసుకొని గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

## మేరీ మాటి-మేర దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - గూడూరు నారాయణ రెడ్డి



బీబీనగర్ (వాయిస్ టుడే సెప్టెంబర్ :08) బీబీనగర్ మండలం జమీలపెట్ గ్రామంలో పార్టీ అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి అధ్వర్యంలో మేరీ మాటి - మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా - స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా... దేశ సేవలో భాగస్వాములై ప్రాణ త్యాగాలు చేసిన అమర ఆర్మీ జవాన్లు ,స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణార్థం ఢిల్లీలో నిర్మించనున్న అమృతవాటిక కోసం ప్రతి ఇంటింటా మట్టి సేకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి . ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల అధ్యక్షుడు సుర కంటి జంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దర్శన్ రాజేందర్,బూత్ అధ్యక్షులు సంగీతం చంద్రమౌళి, మెట్టు వినోద్, నాశబోయిన సాయి, సందీప్, శ్రీశైలం యాదవ్, సత్యనారాయణ, రాజు, శివ, విరేష్, రమేష్,వికాస్, ప్రకాష్, లోకేష్, విజయ్, కళ్యాణ్, తరుణ్, మహిపాల్, పవన్, జయందర్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్‌లు చేస్తే కఠిన చర్యలు

**సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని బైండోవర్**

**సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్ లపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) కోనరావుపేట్, ఇల్లంతకుంటా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతరుల పట్ల సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని బైండోవర్ చేయడం జరిగిందని అట్టి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ శాఖ సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలు దెబ్బతిసేలా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి అలాంటి వారి పై మరియు వాట్సప్ గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.రాబోవు పండుగల సందర్భంగా, ఎన్నికల సందర్భంగా చట్ట విరుద్ధంగా కులాలు,మతాలు,పార్టీలు,వర్గాల మధ్య విభేదాలు,శత్రుత్వాలు సృష్టించేలా సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెట్టినా,వాట్సప్ గ్రూప్ లలో ఫార్వార్డ్ చేసిన పోస్టులు పెట్టిన వారితోపాటు ఆ గ్రూప్ అడ్మిన్ లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా గ్రూపులలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి పెట్టాలని,అలాగే గ్రూప్ అడ్మిన్ లు ఆ గ్రూప్ పై పూర్తి నియంత్రణ కలిగి ఎలాంటి చట్ట వ్యతిరేక పోస్టులు పెట్టకుండా, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూడాలని సూచించారు.

## గ్రామస్తుల వద్ద కరెంట్ బిల్లు కడతానని డబ్బులు వసూలు చేసి డబ్బులు స్వాహా చేసిన లైన్ మెన్

చేవెళ్ల...సెప్టెంబర్ 8(వాయిస్ టుడే)శంకర్పల్లి మండలం మాసానిగూడ గ్రామపంచాయతీ లో విద్యుత్ లైన్ మాన్ గా పనిచేస్తున్న జైపాల్ అనే వ్యక్తి గ్రామస్తుల వద్ద కరెంట్ మీటర్లు ఇప్పిస్తానని,విద్యుత్ బిల్లు కడతానని గ్రామస్తులందరి దగ్గర డబ్బులు వసూలు చేసి, మోసం చేస్తూ (విద్యుత్ బిల్లు కట్టినట్టుగా రషీద్ ఇవ్వకుండా) తప్పించుకొని తిరుగుతున్నాడు. గ్రామస్తులందరూ కలిసి లైన్ మాన్ జైపాల్ ని నిలదీస్తే తప్పించుగా తిరుగుతున్నాడు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వడం లేదని గ్రామ సర్పంచ్ తో మొరపెట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాములు ఎలక్ట్రిక్ ఏ ఈ తో తమ గ్రామస్తులకు జరిగిన మోసాన్ని తమకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాధితులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ అభివృద్ధికి ఎనలేని కృషి



మేడ్చల్ మల్కాజ్గిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 8: జవహర్ నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ప్రగతి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని డిప్యూటీ మేరు రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ లోని ఎనిమిదవ డివిజన్ సంతోష్ నగర్ కాలనీవాసుల భాగస్వామ్యం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహకారంతో రూ. 5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ పూర్తిగా మారిపోయాయి ఎక్కడ చూసినా ప్రగతి పనులతో సర్వాంగ సుందరంగా కనిపిస్తున్నదని అన్నారు. గతంలో జవహర్ నగర్ లో అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి మల్లారెడ్డి కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్, శ్రీమాన్, సైదులు, భారతి, సుజాత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్‌లని స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన పోలీసులు

**సీఈఐఆర్ పోర్టల్ గురించి ప్రతీ ఒక్కరు అవగాహన ఉండాలి**

**వేములవాడ రూరల్ సీఐ కృష్ణ కుమార్**



వేములవాడ, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) వేములవాడ రూరల్ మండలం పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితులకు తిరిగి అప్పగించిన వేములవాడ రూరల్ పోలీసులు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వై. కృష్ణ కుమార్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయినట్టు అయితే ప్రభుత్వం తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తి కి అందజేయడం జరుగుతుంది అని తెలిపారు, సీఈఐఆర్ ద్వారా నూకల మర్రి గ్రామానికి చెందిన వంశీ, ఫాజుల్ నగర్ కి చెందిన వేణు మరియు కోరుట్ల కు చెందిన పరమేశ్వరి కి ఫోన్ లను అందించటం జరిగింది అని తెలిపారు.బాధితులు వేములవాడ రూరల్ సీఐ వై. కృష్ణ కుమార్, ఎస్సై మారుతీ, పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 8, (వాయిస్ టుడే) గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11న సోమవారం నిర్వహించే కలెక్టరేట్ మట్టడి కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కావటి యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు గుండ వెంకటయ్య అధ్యక్షత వహించగా, కావటి యాదగిరి హాజరై మాట్లాడ దుతూ రెండవ విడత సబ్సిడి గొర్రెల కోసం డిడిలు తీసి అయిదు నెలలు గడుస్తున్నప్పటికి గొర్రెలు పంపిణీ చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తు ఈ నెల 11న చేపట్టిన కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పెంపకందారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడ్డ రాజు, మరాటి జంపయ్య, ద్వావర అయిలయ్య, బడితే బీరయ్య, యాదయ్య, పర్వతాలు. రాములు. పేర్నె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తుక్కుగూడలో జరగబోయే కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి



సైదాపూర్:(వాయిస్ టుడే) ఖమ్మం సభను మించి జనాలు తరలిరావాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ సూచించారు. హైదరాబాద్ తుక్కుగూడలో జరగబోయే కాంగ్రెస్ సభకు ఖమ్మం సభ కంటే భారీ జనాలను తరలి రావాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలం ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధ్యక్షులు బూత్ అధ్యక్షులు ప్రజలను తీసుకురావాలన్నారు. తొలిత కర్ణాటకలో 80 సీట్లు గెలుస్తామనుకున్నామని,5 గ్యారెంటీల ప్రకటన జనాల్లోకి వెళ్లడంతో అధికారం చేపట్టినట్టు కార్యకర్తలకు సీనియర్ నాయకులకు వివరించారు. బిజెపి పోలరైజేషన్ చేసే పనిలో ఉందని తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 9 సెప్టెంబరు, 2023



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగుల శ్రీనివాస్ సన్మానం చేసిన గౌడ కులస్తులు

ముస్తాబాద్ సెప్టెంబర్ .08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామం తేర్లుమద్ది గౌడ సంగం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమానికి తదితరులు.పాల్గొన్నారు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్ బదిలీ

### ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్ నియామకం



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్ బదిలీ. ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మొట్టమొదటి స్థానిక సంస్థల అదన కలెక్టర్ గా బి సత్యప్రసాద్ ఆగస్ట్ 5, 2020 న బాధ్యతలు తీసుకున్నారు. మూడు సంవత్సరాలకు పైగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బి సత్య ప్రసాద్ జిల్లాలో సేవలందించారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా,సమర్థ అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

## రాజంపేట పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

కామారెడ్డి / రాజంపేట, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) రాజంపేట మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాబోయే పండుగలు దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు రాజంపేట పోలీసు స్టేషన్లో శనివారం ఉదయం 10.30 సమావేశం నాకు హాజరు కావలసిందిగా ఒక ప్రకటనలో రాజంపేట సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రతి ఒక యువజన సంఘాల నాయకులు, మత పెద్దలు ఈ సమావేశానికి హాజరుకాగలరనీ తెలిపారు. వినాయక చవితి పండుగ, మిలాద్ ఉన్ నబి రెండు పండుగలు ఒకే సారి రావడం వలన హిందు, ముస్లిం సోదరులు సోదర భావంతో కలసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సమావేశం ఏర్పాటు చేసామనీ. కావున ప్రతి ఒక యువజన సంఘం ప్రతినిధులు, మత పెద్దలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



## బాసరలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.8(వాయిస్ టుడే) బాసర మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుల బోధన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులకు సరైన చదువు అందడం లేదని కలెక్టర్ కు ఉపాధ్యాయులు వివరించారు. నేరుగా తరగతి గదిలో వెళ్లి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి సదుపాయాలు కల్పిస్తామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో జరుగుతున్న పనుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. రోగులకు అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ రావు, కిర్గుల్ (బి) సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వైద్యులు డా. ఆకాష్ గడ్వాలే, స్థానిక నాయకులు ఉన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

### ఎంపీడీఓ సురేష్ బాబు

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.8(వాయిస్ టుడే) గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎంపీడీఓ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో డ్రై డేను పురస్కరించుకొని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని సూచించారు. అదేవిధంగా మురుగునీళ్లు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దోమల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. ప్రజలకు సైతం వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో డ్రైడేను పురస్కరించుకొని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా తో పాటు ఇతర వ్యాధులు ప్రబలి అవకాశాలు వర్షాకాలంలో అధికంగా ఉంటాయన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్విని మైసాజీ, ఈజిఎస్, అంగన్వాడి, ఆశవర్కర్స్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాధిక సమ్మె నిర్వహిస్తున్నట్టు విద్యాశాఖకు నోటీసు

### - జిల్లాలో వేలాదిమంది భోజన నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు



కామారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్. ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై, ఓమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి చక్రపాణి లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, ఏరియర్స్ సహా చెల్లించాలని బకాయి బిల్లులను చెల్లించాలని వస్తువులు పలువులంగ స్లాబ్ రేట్లు పెంచాలని, 20.9.23 నుండి నిర్వాధిక సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో వేలాదిమంది భోజన నిర్వాహకులు అధిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, బిల్లులు సకాలంలో రాక అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్నారని, అనేక ఆర్థిక సమస్యలకు గురవుతున్నారని అనేకసార్లు సమస్యలు టిఆర్ఎస్ ప్రభుత్వం కు విన్నవించిన, బి ఆర్ ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కార్మికుల పెంచిన వేతనాలు అమలు చేయలేదన్నారు. భోజన పథకం యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి నిర్వాధిక సమ్మె చేపడుతామని ఆ రోజు నుండి మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మెకు రాజకీయ, మేధావులు, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్మిక, కర్షక, విద్యార్థి సంఘాలు సహకరించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెంచిన వేతనాలను ఏప్రిల్ 2022 నుండి అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్య అవసర సరుకుల ధరలు అనుగుణంగా ఒక విద్యార్థిని విద్యార్థులకు 25 రూపాయలు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వ సరఫరా చేయాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా పథకం కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని 9, 10 వ తరగతి విద్యార్థులకు లెక్కలోకి తీసుకొని కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, కార్మికులు తొలగింపును నివారించాలన్నారు. కార్మికులకు ప్రతినెల కావలసిన వేతనాలు ఇవ్వాలని, కేరళ ప్రభుత్వం తరహాలో రోజుకు 600 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, ఉపాధ్యక్షులు దుబాస్ రాములు.ఎల్. దశరథ్ కార్మికులు పాజియా, రాజమౌళి, సంగీత, అంజయ్య, రాజమని. ఉదయ, సావిత్రి, లింగమ్మ, లింబమ్మ, సాయిలు కార్మికులు పాల్గొన్నారు.



## గడువులోగా రైతుల రుణాలను రెన్యువల్ చేయాలి

### రైతులకు బ్యాంకర్ లు విరివిగా రుణాలు అందించాలి

### డీసీసీ , డీఎల్ఆర్సి సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల , సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే) శుక్రవారం సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో డిసిసి, డీ ఎల్ ఆర్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.బ్యాంకర్స్, వ్యవసాయ , సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతు రుణమాఫీ, నూతన రైతు రుణాల మంజూరు పై సుదీర్ఘంగా సమీక్షించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల పంట రుణాలకు ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది అన్నారు. దానినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్లియర్ చేసిన రైతుల బ్యాంక్ ఖాతాల ను రెన్యువల్ చేసిఅర్హులైన వారికి పంట రుణాలను త్వరితగతిన అందించాలని ఆదేశించారు. జననీ సురక్ష స్కీం లక్ష్యాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ బ్యాంకర్ లను అభినందించారు.అలాగే అర్హులైన వారికి పీఎం స్వానిధి కింద మున్సిపాలిటీలలో అర్హులైన వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు లోన్స్ మంజూరు చేయాలని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ పాడి గేదెల లోన్లను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. పాడిగేదెల యూనిట్ లు, స్వయం సహాయక సంఘాలు , ముద్ర, ఎస్సీ కార్యచరణ ప్రణాళిక , పిఎంఎఫ్ఎంఈ స్కీం లక్ష్యం మేరకు రుణాలకు బ్యాంకర్ లు మంజూరు చేయాలన్నారు.త్వరితగతిన యూనిట్ లను గ్రౌండ్ అయ్యేలా చూసేందుకు ప్రతి మండలంలో ఎంపిడివో అధ్యక్షతన బ్యాంకర్‌లు, అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. అక్కడే ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలను ఆ దిశగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. చేనేత, మరమగ్గాల కార్మికులు వ్యక్తిగతంగా వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తం బ్యాంకు ల వద్ద తీసుకున్న రుణాలకు సంబంధించి రీ పేమెంట్ పోనూ అవుట్ స్టాండింగ్ ప్రభుత్వం మాఫీ చేయనున్నందున చేనేత, మరమగ్గాల కార్మికుల వివరాలు వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు.సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్ మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, లీడ్ బ్యాంకు రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, వివిధ బ్యాంకుల అధికారులు, ప్రభుత్వ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బదిలీలు ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలి: టి యు టి ఎఫ్ డిమాండ్



చేవెళ్ల...సెప్టెంబర్ 8(వాయిస్ టుడే)శంకర్పల్లి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ మహాలింగాపురం, యుపిఎస్ గాజుల గూడా, పిఎస్ మహాలింగాపురం, జడ్పిహెచ్ఎస్ రావులపల్లి కలాన్ , పిఎస్ రావులపల్లి కలాన్,యుపిఎస్ చెందిప్ప, యుపిఎస్ ఎలివర్తి, జడ్.పి.హెచ్.ఎస్ పర్వేద పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టియుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎండి మునీర్ పాషా మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, మరియు ప్రమోషన్లు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదేవిధంగా పరస్పర బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయుల స్టేషన్ పాయింట్లు పరిగణలోకి తీసుకోరాదని, అదేవిధంగా స్పౌజ్ టీచర్లకు జియో ట్యాగింగ్ అమలు చేయాలన్నారు. అదేవిధంగా స్పెషల్ కేటగిరి కింద అప్పీలు చేసిన వారి యొక్క వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి అనుమతించాలని కోరారు. అక్రమ బదిలీలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని,డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల బిల్లులను సత్వరమే వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీని వేసి తక్షణమే మధ్యంతర బృతిని 30% ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్ ని నియమించాలని కోరారు. సామాజిక భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ . సుదర్శన్,వి. శ్రీనివాస్ చారి మాట్లాడుతూ హెచ్ఆర్ఏ పెరిపెరిని 25 కిలోమీటర్ల పరిధికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బద్దం దేవేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాము శర్మ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి ముదిరాజులను విస్మరించేనా!

### రౌండ్ టేబుల్ సమావేశంలో కెసిఆర్‌పై మండిపాటు

### కామారెడ్డి నుంచే పోరుకు పిలుపు

కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) అత్యధిక సామాజిక వర్గం కలిగిన తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ఒక్క సీటు కేటాయించకుండా అహంకారత పూరితంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని వివిధ ముదిరాజ్ సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని రోటరీ క్లబ్ లో జరిగిన ముదిరాజ్ మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంలో హెచ్చరిక చేస్తూ తీర్మానించారు. ఆత్మగౌరవాన్ని కించపరిచితే చూస్తూ ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి పోటీ చేస్తున్న గజ్వేల్ తో పాటు కామారెడ్డి నియోజకవర్గాల్లో అత్యధిక ఓట్లు కలిగిన ముదిరాజులందరూ ఏకమై ముఖ్యమంత్రిని చిత్తుగా ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తిప్పాపూర్ గ్రామంలో ముదిరాజులు చేసిన ప్రతిజ్ఞను, సిరిసిల్లలో వర్షాన్ని లెక్కచేయకుండా ముదిరాజు లు చేసిన నిరసన ర్యాలీ నీ ఆదర్శంగా తీసుకొని కామారెడ్డి జిల్లా మొత్తంగా పర్యటించి మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘాల నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య టి జె ఎస్ రాష్ట్ర ప్రధనకార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు కరాటే రమేష్, జిల్లా అధ్యక్షులు విజయా నంద భూపాల్ , ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర అబ్బరబోయిను స్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠ ముదిరాజ్, లీగల్ అడ్వైజర్ సూర్యప్రసాద్ తదితరులు మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతికి ముఖ్యమంత్రి చేస్తున్న ద్రోహాన్ని చూస్తూ ఊరుకోలేమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే 60 లక్షల జనాభా కలిగి 45 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసిస్తున్న ముదిరాజ్ జాతిని విస్మరించి ఒక సీటు కూడా కేటాయించకుండా ముఖ్యమంత్రి అహంకారపూరిత వాతావరణంలో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని ముదిరాజ్ సంఘాల నేతలు విమర్శించారు. గతంలో ముదిరాజుల చేత ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి. ముదిరాజుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ గుర్తించి ముఖ్యమంత్రికు వ్యతిరేకంగా గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమించవలసిన అవసరం ఉందని నేతలు గుర్తు చేశారు. ఇంతవరకు సీట్లు ప్రకటించని ఆయా రాజకీయ పార్టీలు ముదిరాజుల బలాన్ని బలగాన్ని చూసుకొని తమకు సముచిత స్థానం కల్పించాలని లేనిపక్షంలో ముదిరాజుల ఆగ్రహానికి గురికాక తప్పదు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ ముదిరాజ్ సంఘాల నేతలు హెచ్చరించారు. కామారెడ్డి నియోజకవర్గమే వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ పై యుద్ధం ప్రకటించారు.

## భారతీయ జనతా పార్టీకి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం రాజీనామా



గంభీరావుపేట సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట కు చెందిన మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కటకం మృత్యుంజయం భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కేంద్ర రాష్ట్ర అధికార పార్టీల సంబంధాలు మొదలగు విషయాలను నిశితంగా పరిశీలించి ఇకముందు భారతీయ జనతా పార్టీలో కొనసాగలేనని పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు. ఎస్ టి కమిటీలో సభ్యునిగా మరియు బోథ్ నియోజకవర్గ బాధ్యునిగా వైదొలుగుతున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపిన లేఖలో పేర్కొన్నారు. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉన్న సమయంలో పార్టీలో చేర్చుకొని ఇప్పటివరకు పార్టీలో సేవలు చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలని కటకం మృత్యుంజయం లేఖలో కోరారు.

# అమ్మవారిని తలుచుకుంటే అంతా మంచే జరుగుతుంది





**గంభీరావుపేట జెడ్ పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్**

**శ్రావణ చివరి శుక్రవారం గంభీరావుపేట నాయకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిన మున్నూరు కాపు పెద్దలు**

**మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనం నిర్మాణదాతలను ఘనంగా సత్కరించిన పెద్దలు**

గంభీరావుపేట సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రావణ శుక్రవారం సందర్భం పురస్కరించుకుని గంభీరావుపేట ఉమ్మడి మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నాయకమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నాయకమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , గంభీరావుపేట జెడ్ పి పి టి సి కొమిరి శెట్టి విజయ లక్ష్మణ్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కూర సురేష్ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయినగోపి మాజీ సెస్ డైరెక్టర్ దేవేందర్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్, కుల పెద్దలు మేకార్తి మల్లేశం, చిట్టంపల్లి నాంపల్లి పాల్గొనడం జరిగింది. మండల అధ్యక్షులు మరియు కూర సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టినటువంటి సంఘ భవన నిర్మాణాన్ని ఎన్ని అవాంతరాలు ఎదురైనా అమ్మవారి యొక్క వార్షికోత్సవం వరకు పూర్తి నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఆలయం పునర్నిర్మాణం కోసం కూడా శ్రాయ శక్తుల కృషి చేస్తామని ఇట్టి నిర్మాణానికి సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి సహకరించగలరని కోరుకోవడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి నాయకమ్మ దేవాలయానికి వచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తున్నట్లు గంభీరావుపేట జడ్పిటిసి కొమిరిశెట్టి విజయలక్ష్మి అన్నారు. శ్రావణ మాసంలోని చివరి శుక్రవారం నాడు మహిళలు ఇచ్చే మంగళహారతి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు చెప్పారు. అమ్మవారిని తలుచుకుంటే అంతా మంచే జరుగుతుందని, అందరికీ అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఈ సందర్భంగా కొమిరిశెట్టి విజయలక్ష్మి అన్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించిన గంభీరావుపేట మున్నూరు కాపు పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. బోప్ప దేవయ్య , రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కొమిరిశెట్టి తిరుపతి ప్రసంగించారు. కార్యక్రమం చివరగా అక్కపల్లి వెంకటి ,పద్మ, , భాస్కర్, కొట్టే సుజాత అంజయ్య, సుతారి విజయ, సత్తయ్య పంతుల వారి పోషవ్వ సత్తయ్య శంకర్, నాయకపు మల్లయ్య ,గుండ రమేష్ , చిట్టెంపల్లి బాలమణి బాలయ్య, బక్కగారి అడవయ్య దంపతులను, దోరం రవి, వేషాల రజిత రాజు మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం భవన నిర్మాణ దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గంభీరావుపేట మండల జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్, రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కొమిరిశెట్టి తిరుపతి, రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా సీనియర్ నాయకులు బొప్ప దేవయ్య, గంభీరావుపేట మండలం అధ్యక్షులు కూర సురేష్ పటేల్, ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మేకార్తి మల్లేశం, ఆదర్శ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సిరిపురం రవి, మున్నూరు కాపు సంఘం గంభీరావుపేట అధ్యక్షుడు గంద్యాడపు రాజు, గంట శ్రీనివాస్, మేకార్తి శ్రీనివాస్ గంట అశోక్, చిట్టెంపల్లి నాంపల్లి, బోయాన్నగారి శ్రీనివాస్ , బోయన్నగారి గురువయ్య, గంటా రాములు కాస బాలరాజ్, మేకార్తి శ్రీహరి, చిట్టంపల్లి రాజయ్య సార్, బోయాన్నగారి బాలకిషన్ , జిల్లెల్ల పరుశరాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్టిక్కర్ విడుదల

## ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్

కరీంనగర్ సెప్టెంబర్ 08(వాయిస్ టుడే )కరీంనగర్ జిల్లా పబ్లిక్, ప్రయివేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణేష్ నగర్ ఆటో స్టాండ్ అడ్డా నెంబర్ 1 వద్ద ఆటోకు సంబంధించిన స్టిక్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ మాట్లాడుతూ..ఆటోడ్రైవర్ల పొట్ట కొట్టే రాపిడో బైక్ యాప్ రద్దు చేయాలని లేదంటే ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డ్రైవర్లకు మెడకు ఉరితాడు లాంటి మోటార్ వాహన చట్టం 2019 ని తెచ్చిందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని గ్రీన్టాక్సీ రద్దు చేయాలని, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు, పెనాల్టీలు తగ్గించాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంతోజు రమేష్, దయ్యాల శ్రీనివాస్, సముద్రాల రాము, నేతి రహినీష్, తాళ్లపెల్లి సంపత్, అంతగిరి నాగరాజు, సర్వేశం, వీరయ్య, ఎండీ అయూబ్ పాల్గొన్నారు.



# ఎన్ఎఫ్ఎస్ఐ నాయకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ గిరిజన సంఘం కార్యదర్శులు

కరీంనగర్ సెప్టెంబర్ 08(వాయిస్ టుడే )స్థానిక తెలంగాణ చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటు అని డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ గిరిజన సంఘం కార్యదర్శులు, అధ్యక్షుడు తిరుపతి, సురేష్, మోహన్ నాయక్ లు అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ గిరిజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను సైద్ధాంతికంగా ఎదుర్కోలేక భౌతిక దాడిలో చేసిన ఏబీవీపీ నాయకులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీపీ నాయకులు దాడులు నగరం నడి ఒడ్డున మీడియా, పోలీసుల సమక్షంలో దాడి చేయడం ఎంతవరకు సమంజసం? అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిని తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, నాయకులు ప్రశాంత్, ఆమని, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## -సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి



కరీంనగర్ సెప్టెంబర్ 08(వాయిస్ టుడే )ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పైడిపల్లి రాజు అధ్యక్షతన స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్లో సీపీఐ కరీంనగర్ నగర సమితి హనుమాన్ నగర్ కట్ట రాంపూర్ కోతిరాంపూర్, గణేష్, నగర్ శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నేటి తరాలకు రాబోయే తరాలకు తెలియజేయడానికి నాటి తగదన్న చరిత్రను పాఠ్యాంశాలలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో విలీన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి అమలు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఈనెల 11వ తేదీన బద్దం ఎల్లారెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పించి వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని, కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి హాజరవుతారని తెలిపారు. 11న ప్రారంభమయ్యే వారోత్సవ సభకు నగరంలోని ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర శాఖా కార్యదర్శులు పైడిపల్లి రాజు, కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, న్యాలపట్ల రాజు, కసిబోజుల సంతోష చారి, నునావత్ శ్రీనివాస్ నాయక్, కూన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

## టీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ

కరీంనగర్, సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను తక్షణమే క్రమబద్ధీకరంచి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ దశాబ్దకాలంగా ఎంతోమంది సీ ఆర్ పీ, ఎం ఐ ఎస్ వో లు రిజర్వేషన్లు, ఇతర నిబంధనల ప్రకారం నియమించబడి చాలిచాలని నెలకు 19500 రూ"ల జీతాలతో జీవితాలు కొనసాగిస్తున్నారని, అంగడిలో అన్ని ధరలు ఆకాశాన్ని అందుకుంటున్న నేపథ్యంలో వారి మనుగడకు కష్టమౌతుందన్నారు. వీరంతా విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూర్బా స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల మాస్ ఇంట్రీ, స్కూల్ కాంప్లెక్స్ ఎజెండా తయారు చేసే వంటి పనులు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ పరిధిలో వీరి సేవలు ఎంతో కీలకమని అన్నారు. వీరు మండల విద్యా వనరుల కేంద్రమునకు నియామకాలన్ని ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం జరిగినా ఇవ్వాల్సిన సౌకర్యాలు అమలు కావడం లేదని అన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న కారు



నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.8(వాయిస్ టుడే) ముధోల్ మండల కేంద్రంలోని కంటి ఆసుపత్రి సమీపంలో భైంసా-బాసర జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం కారు అదుపు తప్ప డివైడర్ ను ఢీకొని పక్కనే ఉన్న గుంతలతో పడిపోయింది. స్టానికులు తెలిపిన వివరాల ప్రకారం టి ఎస్ 16 ఎఫ్ ఎఫ్ 6404 నంబర్ గల కారు నిజామాబాద్ నుండి భైంసా వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి అదుపుతప్పి రోడ్డు డివైడర్ కు ఢీకొని గుంతలో పడిపోయినట్లు తెలిపారు. కారులో డ్రైవర్ ఒక్కరు మాత్రమే ప్రయనిస్తున్నారు. సురక్షితంగా బయట పడినట్లు స్థానికులు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ ఆలయ శిఖర స్థాపన



నిర్మల్ జిల్లా. సెప్టెంబర్.8(వాయిస్ టుడే) బాసర మండల కేంద్రంలోని అతి పురతనమైన గాదె హనుమాన్ ఆలయ శిఖర స్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేకువజామున నుండి అభిషేకము, పుష్పార్చన, హారతి, హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ సభ్యులు కోరారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్ స్పెక్టర్ల, ఐదుగురు ఎస్సైల బదిలీలు

వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో పని చేస్తున్న ముగ్గురు ఇన్స్పెక్టర్ లు, ఐదుగురు ఎస్సైలకు బదిలీలు జరిగాయి. ఈ మేరకు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్పెక్టర్ ల బదిలీ.. కె. సూర్య ప్రసాద్ సిసిస్ నుండి మహిళా పోలీస్ స్టేషన్-1, యండి.ఉస్మాన్ షరీప్ వి. ఆర్ నుండి స్పెషల్ బ్రాంచ్, ఓ. రమేష్ వి.ఆర్ నుండి స్పెషల్ బ్రాంచ్ బదిలి చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు... అదే విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు సబ్ - ఇన్స స్పెక్టర్ల ను బదిలీ చేశారు. ఎన్. క్రిష్ణ వేణి మామూనార్ నుండి కాజీపేట్, యం. రమేష్ పరకాల నుండి కాజీపేట్, జి. వెంకన్న ఇంతేజార్ గంజ్ నుండి మిల్స్ కాలనీ, బి.హరికృష్ణ స్టేషన్ ఘన్ పూర్ నుండి మిల్స్ కాలనీ, యం.డి. తాజ్ మహమ్మద్, కాజీపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ.. సిపి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు..

# 13న మెగా రక్తదాన శిబిరం..




సుల్తానాబాద్, సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) రక్తదానం మరొకరికి ప్రాణదాన మవుతుందని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలియజేశారు. శుక్రవారం డీసీపీ కార్యాలయంలో పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 13న పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో తలపెట్టిన మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ%ౌ% ఆపద సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తం చాలా అవసరం అన్నారు. రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో 5,555 మంది యువతీ యువకులు రక్తదానం చేయనున్నారన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ, నీమ్స్, ఉస్మానియా ఆసుపత్రులకు రక్తం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మహేష్, సిఐలు అనిల్, జగదీష్, సత్యనారాయణ, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, రెడ్ క్రాస్ బాధ్యులు ఈవి శ్రీనివాస్, రాజ్ గోపాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలు మళ్లీ ఆదరించాలి: మేయర్ సునీల్ రావు



కరీంనగర్ సెప్టెంబర్ 08(వాయిస్ టుడే )ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశీర్వదించి ఆదరించాలని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం 15వ డివిజన్లో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ నాగ సముద్రం జయలక్ష్మీతో కలిసి నగరపాలక సంస్థకు చెందిన రూ.3లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రయినేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ నాయకత్వంలో సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేలా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ ను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి, నగర అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ మహేంధర్, డీఈ లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దూలం సంపత్ గౌడ్, రాజు, వరాల నారాయణ, విద్యాసాగర్, ప్రవీణ్, ఇతర మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 9 సెప్టెంబరు, 2023

# మంత్రి సత్యవతి రాథోడ్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హెూళికేరి మరియు అధికారులులతో వీడియో కాన్ఫరెన్స్



జిల్లాల వారీగా అంగన్వాడీ యూనియన్లతో చర్చించి డిమాండ్లను తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అండగా నిలిచిందన్న విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరే ఇటీవలే సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించారు. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలుగా మారుస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. 65 ఏండ్ల వయసు దాటినవారికి సర్వీస్ బెనిఫిట్స్ కింద అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, సహాయకులకు రూ.50 వేలు. పదవీ విరమణ అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు నెలనెలా ఆసరా పెన్షన్. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అంగన్‌వాడీలకు అండగా నిలిచిందని రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహనికి భూమి పూజ

### ఈ నెల 27న విగ్రహ ప్రతిష్టాపనకు మంత్రి హరీష్ రావు రాక

తూప్రాన్ ప్రతినిధి : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ శుక్రవారం రోజున పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో చేశారు. ఈ కార్యక్రమానికి అతిధిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మరియు తెలంగాణా ఉద్యమ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం వారి సందర్భంగా మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ జాతీయ ఉద్యమ నాయకుడుగా తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు పొందారని మహనీయులను స్మరించుకోవడం మన సాంప్రదాయమని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఈ 27న తెలంగాణ ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని మరియు ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ. కొత్త ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పద్మశాలి సంఘం నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు మేకల జయరాములు, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, పద్మశాలి అధ్యక్షులు నందాల దుర్గాప్రసాద్, వెంకట నారాయణ, బొడ్డు రవి, బిక్షపతి, తాటి లచ్చల్ , స్వర్గం మురళి ,శ్రీదర్, శ్రీకాంత్ సంఘ సభ్యులు పి. వెంకట రాములు, నంద్యాల బాలేష్ స్వర్గం గణేష్, పద్మశాలి సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్8(వాయిస్ టుడే) ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న ఫార్మసీ, రిజిస్ట్రేషన్, ఓపి సేవలు, పాలియేటివ్ కేర్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఎమర్జెన్సీ క్యాజువాలిటి, జనరల్ వార్డు, ఆసుపత్రి పరిసరాలను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి సేవల కోసం ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలని, దీని వల్ల ప్రజలు ఎక్కువ సమయం వేచి చూడాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ లో సీటిస్కాన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించా మని, త్వరలో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని ప్రతి కిటికీ వద్ద తప్పనిసరిగా మెష్ జాలీ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి ప్రహరీ గోడ ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ప్రైవేటుకు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల లో అందిస్తున్నామని,ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆసుపత్రికి విచ్చేసిన ప్రజలను కోరారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న మల్టీప్లెక్స్ థియేటర్

**ప్రజలకు మొట్టమొదటిసారిగా ఆహ్లాదాన్ని అందించేందుకే మల్టీప్లెక్స్ నిర్మాణం**




పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 8(వాయిస్ టుడే) రెండు ఆడిటోరియాలతో పాటు ప్రజలకు సౌకర్యకరమైన సీటింగ్ సౌకర్యం సరికొత్త డాల్బీ సౌండ్ సిస్టంతో రూపొందిస్తున్న యజమాన్యం. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో అతి త్వరలో గట్టెపల్లి వెళ్ళు రోడ్డులో ప్రక్క గల అహ్లాదకరమైన వాతావరణంలో అన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం చేపడుతున్న మల్టీప్లెక్స్ థియేటర్ త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉంది యాజమాన్యం క్షేత్రస్థాయిలో ప్రారంభం చేయాలని నిర్మాణ పనులు చకాచకా జరిపిస్తున్నారు మొట్టమొదటిసారిగా సుల్తానాబాద్ మున్సిపల్ లో నిర్మాణం జరగనున్న మల్టీప్లెక్స్ థియేటర్లో మూడు ఆడిటోరియాలతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన సీటింగ్ వ్యవస్థను పాటు ఏసీలు అమర్చారు అంతేకాకుండా ఎక్కడ లేనివిధంగా అధునాతనమైన ప్రతి ఆడిటోరియంలో సరికొత్త డాల్బీ సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేయనున్నారు స్పెసిఫికేషన్క సంబంధించి రూపొందించిన మల్టీప్లెక్స్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహన పార్కింగ్ తో పాటు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు మల్టీప్లెక్స్ యాజమాన్యం తెలిపారు తాలూకా కేంద్రమైన సుల్తానాబాద్ దాదాపు పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన ప్రజలు వివిధ అవసరాల రీత్యా సుల్తానాబాద్ కు వచ్చి వెళ్తుంటారు వారికి వివిధ పనుల నిమిత్తం వచ్చి అలసట తీర్చుకుందాం అంటే గతంలో ఉన్నటువంటి విజయ సినిమా టాకీస్ మూతపడడంతో సినిమా హాలుకు వెళ్లే పరిస్థితి ప్రజలకు లేకుండా పోయింది నేడు సుల్తానాబాద్ మున్సిపల్ గా రూపాంతరం చెంది దిన దిన అభివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న మల్టీప్లెక్స్ తో ప్రజలకు ఆహ్లాదకరాన్ని పంచి పెట్టడమే కాకుండా ఒక విధమైనటువంటి ప్రత్యేకతను సంతరించుకుందని పలువురు ప్రజలు తమ ఆశాభావాలను వ్యక్తం చేస్తున్నారు ఇట్టి మల్టీప్లెక్స్ ను ప్రజల అందుబాటులోకి అతి త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు మల్టీప్లెక్స్ యాజమాన్యం తెలియజేస్తున్నారు కాగా అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ మల్టీప్లెక్స్ నిర్మాణం తో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారుద.



## మంత్రి కేటీఆర్ కలిసిన పోతుగల్ గ్రామం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

ముస్తాబాద్ సెప్టెంబర్ .08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామం.పాలకవర్గ సభ్యులు కలసి స్థానిక మంత్రి కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలసి అనంతరం జ్ఞాపకార్థం బహుమానం కేటీఆర్ కి అందజేశారు .ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ తన్నీరు బాబురావు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ నాయకులు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినోద్ కుమార్ కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

### టి జి పి ఈ టి ఏ" టి టి యు కార్యవర్గ సభ్యులు



ముస్తాబాద్ సెప్టెంబర్ .08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ వ్యాయామ ఉపాధ్యాయ పదోన్న తులు ఈ షెడ్యూల్ లోనే వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే విధంగా మరియు కోర్టులో రిజర్వు చేయబడిన తీర్పును తొందరగా వెలువడే విధంగా ప్రభుత్వ పక్షాన ప్రత్యేక చొరవ తీసుకొవాలని టీజీ పేట రాష్ట్ర పక్షా నా రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ కి ప్రాతినిత్యం చేయడం జరిగింది. జిల్లా టీజీ పేట చొరవతో ప్రతినిత్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ పేట రాష్ట్ర కోశాధికారి పాపన్న నాగరాజుగౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుప్పటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు ,కార్యవర్గ సభ్యులు పరశురాం, రాజశేఖర్, దాని నరేష్, టి టి యు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డు ఆత్మహత్య ప్రయత్నం

ముస్తాబాద్ సెప్టెంబర్ .08 (వాయిస్ టుడే ప్రతినిధి) ఈ వీడియో చూస్తుంటే నాకైతే తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్ చారి గుర్తుకు వచ్చాడు....నేడు సాధించుకున్న తెలంగాణలో జీతాల కోసం మళ్ళీ పెట్రోల్ పోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది....ఇది కెసిఆర్ పాలనకునిదర్శనం.....ఇందుకొసమే మళ్ళీ కెసిఆర్ సారే రావాలని పోస్టులు పెడుతున్నారు.తెలంగాణ రాకముందు హెూంగార్డులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణ వచ్చినంక కూడా జీతాలు రాలేదని హెూంగార్డులు ఆత్మహత్య చేసుకున్నారు.లి హెూంగార్డులు మరియు ఇతర ఉద్యోగులు జీతాలు రాక..10 తారీకు నుండి 20వ తారీకు వరకు వేచి చూసే తెలంగాణ కోసమా మనముపోరాడితెచ్చుకున్నం. తెలంగాణ దొరల పాలయ్యింది!ఈ దొరలను గడీల నుంచి తరిమి కొట్టే దాకా పోరాడుదాం.

## ఆర్థిక సహాయం అందించిన అన్నం రాజేందర్ రెడ్డి

ముస్తాబాద్ సెప్టెంబర్. 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మొన్నటి రోజు బావిలో పడి మరణించిన అనమేని నర్సింలు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శ్రీ అన్నం రాజేందర్ రెడ్డి .ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ముస్తాబాద్ వారి తరఫున అందించిన ముస్తాబాద్ లోకల్ బి ఆర్ ఎస్ నాయకులు ఏద్దండి నరసింహారెడ్డి దోరగాల బాలయ్య తాళ్ల రాజు అనవే నీకనకరాజు జాల బిక్ష పతి గుండా వేని సతీష్, తుమ్మ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి




మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే) 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు ప్రజలకు సూచించారు. జిల్లా ఎలక్షన్ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం జిల్లా కేంద్రంలోని వార్డులలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు ఓటు ప్రాధాన్యత సవరణ విషయాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రజలు బూతు సంబంధిత అధికారులను సంప్రదించి ఓటు నమోదు తొలగింపు సవరణ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 1950 నంబర్ కు కాల్ చేయడం ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చున్నారు ఓటరు హెల్ప్ లైన్ యాప్ మరియు వెబ్ సైట్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలని ప్రజలను కోరారు.



## మానేరు వాగు మధ్యలో చిక్కుకున్న ఇద్దరు రైతులను కాపాడిన జిల్లా డి ఆర్ ఎస్ టీమ్

గంభీరావుపేట సెప్టెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఇద్దరు రైతులు అల్లాడి రాజాం,మెతుకు ఎల్లయ్యలు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లగా జిల్లాలో గత నాలుగు రోజులుగా పడుతున్న భారీ వర్షాల వల్ల మానేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో మధ్యలో రైతులు చిక్కుకొని ఉన్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. ఆదేశాల మేరకు గంభీరావుపేట ఎస్.ఐ మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జిల్లా పోలీస్ డి ఆర్ ఎఫ్ టీమ్, ఫిషరిస్, ఫైర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఇద్దరు రైతులను కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని ఎస్.ఐ మహేష్ తెలిపారు.. ఇది ఇలా ఉండగా వాగులో చిక్కుకున్న రైతుల పరిస్థితి విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్ , మాజీ సెస్ డైరెక్టర్ కుక్కు దేవేందర్ యాదవ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కలెక్టర్ మరియు ఎస్పీ కి సమాచారం ఇవ్వగా స్థానిక తహసిల్దార్ లగిశెట్టి భూపతి స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంతో రైతులను కాపాడేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని రెడ్డబోయిన గోపి తెలిపారు.ఈ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న గంభీరావుపేట తాహసిల్దార్ లగిశెట్టి భూపతికి, గంభీరావుపేట ఎస్సై బొజ్జ మహేష్ పోలీస్ సిబ్బందికి ,డి ఆర్ ఎఫ్ టీమ్ సభ్యులకు ఫిషరిస్,ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గాండ్ల రాజన్, సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు బిచ్చాల రాజిరెడ్డి , పత్యం ఆంజనేయులు సందీప్ రెడ్డి లు ధన్యవాదాలు తెలిపారు.

## యాదవులకి రెండో విడత గొర్రెల పంపిణీ

అశ్వాపురం, సెప్టెంబర్ 8: (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి మల్లెల మడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం గ్రామంలోని ఆరుగురు లబ్ధిదారులకు రెండో విడత గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొల్ల, కురుమల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి సరస్వతి, విజయలక్ష్మి, తూము చిన్న వీరరాఘవులు, వేల్పుల దేవేందర్,కోడి నాగరాజు, సుంచు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



మునగాల08సెప్టెంబర్ (వాయిస్ టుడే ) సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని25 లక్షల వ్యయంతో మునగాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో వ్యవసాయ గోదాముకు శంకుస్థాపన చేసిన లికోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ మండలం మునగాల ప్రాథమిక వ్యవసాయ సహకార యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ గోదాం ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన లికోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ... గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుమందులు అందజేచేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూ.లు బడెజ్ట్ కేటాయిస్తున్నామని అన్నారు.ముఖ్య మంత్రి కేసీఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నా యన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ కందికంది సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేషు, స్థానిక సర్పంచి చింతకాయలు ఉపేందర్, కోపరేటివ్ జిల్లా డైరెక్టర్ కొండ సైదయ్య, సొసైటీ చైర్మన్ సీతారాములు, టిఆర్ఎస్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, గన్న నరసింహారావు, లింగారెడ్డి, వీరమ్మ, మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, సత్యనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు...